


SHIVA SURYA TELUGU DAILY

# శివసూర్య

RNI APTEL : 2023/88704

తెలుగు దిన పత్రిక




కర్నూలు సంపుటి : 03, సంచిక : 343 ఛీఫ్ ఎడిటర్.. పేజిలు : 08, వెల రూ. 2రూ /గురువారం - 20 - ఆగష్టు - 2026

Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa,

## తెల్ల జెండా ఎగరేయండి.. ఇరాన్‌కు ట్రంప్ తీవ్ర హెచ్చరిక

- అడ్డువస్తే ఒమన్‌పై బాంబులతో దాడి చేస్తామని వ్యాఖ్యలు
- ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్, హమాస్‌తో తెరవెనుక చర్చలున్నాయని వెల్లడి
- గాజాపై ఇజ్రాయెల్ దాడులు చేయొద్దని సూచన
- ఇరాన్‌ను అణ్వస్త్ర శక్తిగా మారకుండా ఆపడమే ప్రధాన లక్ష్యమని స్పష్టీకరణ




ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 60 రోజుల కాల్పుల విరమణ గడువు ముగిసిన నేపథ్యంలో, ఇరాన్ బేషరతుగా మిగతా 2లో

## కేంద్ర ప్రభుత్వంపై ఖర్గే తీవ్ర విమర్శలు..

**విద్యార్థులు, యువత సమస్యలపై సీడబ్ల్యూసీలో కీలక చర్చ**



దేశంలో ఉన్నత విద్య సామాన్యులకు భారంగా మారుతోందన్న ఖర్గే

ప్రముఖ విద్యాసంస్థలన్నీ ఆర్‌ఎస్‌ఎస్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్తున్నాయని ఆరోపణ

కేంద్రం నిర్లక్ష్య వైఖరి వల్ల యువత రోడ్లపై నిరసనలు తెలపాల్సిన దుస్థితి ఏర్పడిందని విమర్శ

## భూ లక్ష్మి పథకం కింద పేదలకు ఎకరం చొప్పున ఇస్తాం



- ❄రేవంత్ రెడ్డికి భూమి అంటే కేవలం వ్యాపార లావాదేవీలేనని విమర్శ
- ❄రాష్ట్రంలో రేవంత్, భట్టి విక్రమార్క కుటుంబ సభ్యుల దోపిడీ సాగుతోందని ఆరోపణ
- ❄తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ప్రకటన చేశారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే 'భూ లక్ష్మి పథకం' కింద భూమి లేని పేదలకు ఎకరం చొప్పున ఇస్తామని ప్రకటించారు.

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ప్రకటన చేశారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే 'భూ లక్ష్మి పథకం' కింద భూమి లేని పేదలకు మిగతా 2లో

## పెట్టుబడులే లక్ష్యం.. సీఎం రేవంత్

# 10 రోజుల విదేశీ పర్యటన

## యూకే, అమెరికాలో పెట్టుబడుల ఆకర్షణే ప్రధాన లక్ష్యం

- ★ప్రఖ్యాత వర్సిటీలు, గ్లోబల్ సీఈవోలతో సమావేశాలు
- ★లండన్‌లో అక్బరుద్దీన్ ఒవైసీ కుమార్తె వివాహానికి హాజరు
- ★ఢిల్లీ సీడబ్ల్యూసీ భేటీ అనంతరం పయనం



హైదరాబాద్: తెలంగాణకు పెట్టుబడులు ఆకర్షించడం, విద్యా రంగంలో అంతర్జాతీయ భాగస్వామ్యాలు కుదుర్చుకోవడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. నేటి నుంచి (ఆగస్టు 20) ఆయన యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే), అమెరికాలో 10 రోజుల పాటు పర్యటించనున్నారు. ఈ నెల 30న తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారు. ఈరోజు (ఆగస్టు 19) ఢిల్లీలో జరిగే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో పాల్గొననున్న సీఎం, సమావేశం ముగిశాక రాత్రికి ఢిల్లీ నుంచే నేరుగా లండన్‌కు మిగతా 2లో



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.230కే సిమెంట్ బస్తా

ఇందుకోసం సిమెంట్ కంపెనీల యాజమాన్యాలు అంగీకరించాయి

సచివాలయంలో సిమెంటు పరిశ్రమల యాజమాన్యాలతో పొంగులేటి సమావేశం

హైదరాబాద్: ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్న పేదలకు ఒక్కో సిమెంట్ బస్తాని రూ.230కే అందించనున్నట్లు రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందుకోసం సిమెంట్ కంపెనీల యాజమాన్యాలు అంగీకరించాయని అన్నారు. సచివాలయంలో సిమెంటు పరిశ్రమల యాజమాన్యాలతో పొంగులేటి సమావేశమై చర్చించారు. "రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 4.50లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశాం. ఇందులో 85% ఇళ్ల శ్లాబులు పూర్తయ్యాయి. రెండో విడతలో నియోజకవర్గానికి 2 వేల ఇళ్ల చొప్పున 2.50లక్షల ఇళ్లను మంజూరు చేశాం. ప్రతి పేద కుటుంబం సొంత ఇంటిలో నివసించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోంది. ఈ బృహత్తర పథకంలో సిమెంట్ పరిశ్రమల యాజమాన్యాలు భాగస్వాములు కావాలి" అని మంత్రి పొంగులేటి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## హైకోర్టు ఆదేశాలను సైతం ధిక్కరించి తప్పుడు రికార్డుల సృష్టి

### రాష్ట్రంలో లోకేష్ 'రెడ్ బుక్' రాజ్యాంగం..

- పోలీసులను పావులుగా వాడుకుంటూ అక్రమ కేసులు
- రెడ్‌బుక్ రాజ్యాంగంతో అక్రమ కేసులు
- ఒకే క్రైమ్ నంబర్‌తో రెండు ఎఫ్ఐఆర్‌లు
- ఎఫ్ఐఆర్ డిలీట్ చేసి మళ్లీ కేసు
- పోలీస్ వ్యవస్థను మేనేజ్ చేస్తున్నారా?



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు, నారా లోకేష్‌ల ఆదేశాలతో 'రెడ్ బుక్' రాజ్యాంగం నడుస్తోందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మిగతా 2లో

## వైసీపీ హయాంలో ఫేక్ డేటా.. మేం వచ్చాక ప్రక్షాళన చేశాం



మా హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెరిగాయన్న లోకేశ్

గత వైసీపీ ప్రభుత్వం ఫేక్ డేటాను చూపించిందని ఆరోపణ

డేటా ప్రక్షాళన తర్వాత ప్రవేశాల సంఖ్య పెరిగిందని వెల్లడి

గత రెండేళ్లలో ఏ ప్రభుత్వ పాఠశాలను మూసివేయలేదని స్పష్టీకరణ

తమ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల మిగతా 2లో

## ప్రైవేట్ భూములను నిషేధిత జాబితాలో ఎందుకు చేర్చారు?

### మంత్రి పొంగులేటి తక్షణమే రాజీనామా చేయాలి: హరీశ్ రావు

- రాత్రికి రాత్రే అనేక కాలనీలను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చారని మండిపాటు
- పెద్ద తప్పు చేసి క్షమాపణ చెబితే ప్రజల బాధలు తీరవని వ్యాఖ్య
- కల్యాణలక్ష్మి పథకాన్ని సంతానలక్ష్మి పథకంగా మార్చేశారని మండిపాటు



ప్రజల ఆస్తులను ప్రభుత్వ భూములుగా నిర్ణయించి, లక్షలాది ప్లాట్లను నిషేధిత జాబితాలో చేర్చారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ఆరోపించారు. మల్కాజ్‌గిరిలో పర్యటించిన ఆయన.. భూముల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై మిగతా 2లో

## బీజేపీకి అనుబంధ సంస్థగా మారిన ఎన్నికల సంఘం



- ❖2014లో కొలువుదీరిన నాటి నుంచి రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు.
- ❖ఎన్నికల కమిషన్ కూడా బీజేపీకి అనుబంధ సంస్థగా మారిందని విమర్శించారు.
- ❖మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ.. తాము ప్రతి ఓటు హక్కు కాపాడాలని చూస్తున్నామని అన్నారు.

2014లో కొలువుదీరిన నాటి నుంచి రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై మిగతా 2లో

## ప్రొఫెసర్లు చేయాల్సిన పని కార్మికులతో..

# గ్రూప్-1లో భయంకరమైన అక్రమాలు

### ఇష్టానుసారం వ్యవహరించారు..

- పేపర్లను పూర్తిగా అనర్హులతో దిద్దించారని ఆగ్రహం వ్యక్తం చేశారు
- ఏపీపీఎస్సీ నియమాలు, నిబంధనలను పూర్తిగా ఉల్లంఘించారు
- పేపర్లు దిద్దే బాధ్యతలను ప్రైవేట్ ఏజెన్సీలకు ఇవ్వడమే తప్పు



అమరావతి: వైకాపా హయాంలో జరిగిన గ్రూప్-1 పరీక్షల్లో భయంకరమైన అక్రమాలు జరిగాయని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అభ్యర్థుల జీవితాలతో ఆటలాడుకున్నారని.. పేపర్లను పూర్తిగా అనర్హులతో దిద్దించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూప్-1 అక్రమాలపై శాసనసభలో జరిగిన చర్చలో సీఎం మాట్లాడారు. మిగతా 2లో

## రెండో రోజు కూడా ప్రభుత్వం తోకముడిచింది



- ఏపీ శాసనమండలి సమావేశాల్లో భాగంగా రెండో రోజు కూడా ప్రభుత్వం తోకముడిచిందని మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ విమర్శించారు.
- డీఎస్సీ అక్రమాలపై విచారణకు భయపడి ప్రభుత్వం మళ్లీ పారిపోయిందని ఆక్షేపించారు.
- పెద్ద పెద్ద మాటలు మాట్లాడే పెద్దలు చర్చ కోరితే పారిపోతున్నారని ఎద్దేవా చేశారు.

విజయవాడ: ఏపీ శాసనమండలి సమావేశాల్లో భాగంగా రెండో రోజు కూడా ప్రభుత్వం తోకముడిచిందని మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ విమర్శించారు. మిగతా 2లో

## తెల్ల జెండా ఎగరేయండి.. ఇరాన్‌కు ట్రంప్ తీవ్ర హెచ్చరిక

లొంగిపోవాలని ఆయన అల్టిమేటం జారీ చేశారు. 'ఫాక్స్ న్యూస్'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ విషయంలో తాము తొందరపడటం లేదని, దీనికి ఎటువంటి కాలపరిమితి లేదని ఆయన స్పష్టం చేశారు.అమెరికా నౌకాదళ దిగ్బంధనం కారణంగా ఇరాన్ ఇప్పటికే రోజుకు వందల మిలియన్ల డాలర్లు నష్టపోతోందని ట్రంప్ పేర్కొన్నారు. ఆ దేశంపై ఈ వారంలో మరిన్ని ఆంక్షలు విధించే అవకాశం ఉందని సంకేతాలిచ్చారు. ఇరాన్ పాలకులు మంచి వ్యాపారకర్తలని, కానీ ఆ దేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం కుప్పకూలుతోందని వ్యాఖ్యానించారు. హర్మూజ్ జలసంధి నియంత్రణపై ఇరాన్, ఒమన్ మధ్య జరుగుతున్న చర్చలను ప్రస్తావిస్తూ.. "ఒకవేళ ఒమన్ అడ్డు వస్తే, వారిపై బాంబులతో విరుచుకుపడతాం" అని హెచ్చరించారు. ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్‌తో తమకు తెరవెనుక చర్చల మార్గం (బ్యాక్ ఛానల్) ఉందని ఆయన ధ్రువీకరించారు.ఇరాన్ అణ్వాయుధ శక్తిగా మారకుండా నిరోధించడమే తమ ప్రధాన లక్ష్యమని ట్రంప్ పునరుద్ఘాటించారు. ఇప్పటివరకు వినియోగించిన ఆయుధాలు చాలా చిన్నవని, బైడెన్ హయాంలో ఉక్రెయిన్‌కు అందించిన అత్యాధునిక రక్షణ వ్యవస్థలు తమ వద్ద సిద్ధంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.ఇదే సమయంలో, ఇజ్రాయెల్-హమాస్ వివాదంపై కూడా ట్రంప్ స్పందించారు. జారెడ్ కుష్నర్ ఈజిప్టులో హమాస్ నేత ఖలీల్ అల్-హయ్యాతో సమావేశమయ్యారని ఆయన వెల్లడించారు. హమాస్‌తో తమకు ప్రత్యామ్నాయ మార్గాల్లో చర్చలు జరుగుతున్నాయని, వారు ఆయుధాలు వీడుతున్నారని, ఈ నేపథ్యంలో గాజాపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగించాల్సిన అవసరం లేదని సూచించారు. అక్టోబర్‌లో జరగనున్న ఇజ్రాయెల్ ఎన్నికల్లో ఎవరికైనా మద్దతు ఇచ్చే అవకాశం ఉందని, అయితే ప్రస్తుతానికి ఈ వ్యవహారానికి దూరంగా ఉండటానికే మొగ్గు చూపుతానని ఆయన స్పష్టం చేశారు.

## భూ లక్ష్మి పథకం కింద పేదలకు ఎకరం చొప్పున ఇస్తాం

ఎకరం చొప్పున ఇస్తామని ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భూమి అంటే కేవలం వ్యాపార లావాదేవీలే కావచ్చు కానీ, పేద బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు భూమి, అడవి అంటే పంచప్రాణాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు చేపట్టినా ముందుగా పేదల అసైన్డ్ భూములనే లాక్కుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సోదరులు, భట్టి విక్రమార్క కుటుంబ సభ్యుల దోపిడీ, రాక్షస పాలన సాగుతోందని ఆరోపించారు. ప్రభుత్వం దాదాపు 30 వేల ఎకరాల అసైన్డ్ భూములను లాక్కుందని, ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పినట్లుగా పేదల అసైన్డ్ భూములపై వారికే పూర్తి యాజమాన్య హక్కులు కల్పించాలని సవాల్ విసిరారు.రేవంత్ రెడ్డి 'మేకవన్నె పులి' లాంటి వారని... ఆయన చెప్పేది సామాజిక న్యాయం అయితే, చేసేది ఆటవిక న్యాయమని విమర్శించారు. కేబినెట్ తో పాటు ప్రభుత్వ సలహాదారులు, ఆర్టీఐ కమిషనర్ల నియామకాల వరకు బడుగు, బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అగ్రవర్ణాలకు ఒక న్యాయం, పేదలకు మరొక న్యాయం నడుస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే 'భూ లక్ష్మి పథకం' కింద భూమి లేని పేదలకు ఎకరం చొప్పున ఇస్తామని కవిత సంచలన ప్రకటన చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భూమి అంటే కేవలం లావాదేవీలే కావొచ్చు కానీ పేద బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు భూమీ, అడవి అంటే పంచప్రాణాలు అని రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు జరిగినా ముందుగా తీసుకుంటున్నవి అసైండ్ భూములేనని మండిపడ్డారు. రాష్ట్రంలో భూమి పంపిణీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇవాళ బంజారాహిల్స్ లోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన కవిత.. రేవంత్ రెడ్డి తమ్ముళ్లు భూ దొంగలు అని అనగనగా ఒక రాజు ఏడుగురు కొడుకులు అన్నట్లుగా రేవంత్ రెడ్డి సోదరుల బూదోపిడీ సాగుతోందని, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి రాక్షస పాలన సాగుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క కుటుంబ సభ్యుల పాలన సాగుతోందని ఇంత మంది రాజ్యాంగేతర శక్తుల దోపిడీ ఏంటని ప్రశ్నించారు. 30 వేల అసైండ్ భూములను ఈ ప్రభుత్వం లాగేసుకుందని ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉండే మేనిఫెస్టోలో చెప్పినట్లుగా పేదల అసెండ్ భూములపై వారికి యాజమాన్య హక్కులు కల్పించాలని చాలెంజ్ చేశారు.ప్రొఫెసర్ జయంతి సందర్భంగా తెలంగాణలో సామాజిక న్యాయం సాధించాలనే సంకల్పం తీసుకోగానే గత 31 నెలల్లో ఏనాడూ సామాజిక న్యాయం పదం ఉచ్ఛరించని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక న్యాయం గురించి మాట్లాడుతున్నారన్నారు. సామాజిక అన్యాయం అనబోయి సామాజిక న్యాయం అన్నారని రాష్ట్ర ప్రజలు రేవంత్ రెడ్డి మాటలను నమ్మవద్దన్నారు. రేవంత్ రెడ్డి కేబినెట్ లోనే సామాజిక న్యాయం లేదని, పదవులు ఇచ్చే అవకాశం ఉండి కూడా ఎస్సీ ఎస్టీ, బీసీలు ఎందుకు న్యాయం చేయడం లేదన్నారు. రేవంత్ రెడ్డి మేకవన్నెపులిలాంటి వాడని విమర్శించారు.ప్రభుత్వ సలహాదారుల నియామకాల్లో బడుగు బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. సలహాదారులుగా ఒకే రోజు శివధర్ రెడ్డి, వీహెచ్ ను నియమిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఇందులో బీసీ బిడ్డ వీహెచ్ జీతం శివధర్ రెడ్డి కంటే ఎందుకు తక్కువ ఉందని ప్రశ్నించారు. ఆర్టీఐ కమిషనర్లో ఒక్క బీసీ లేదన్నారు. ఆర్టీఐ కమిషనర్ భార్యకు సినిమాలతో సంబంధం లేదని ఆమెను చిత్రపురి కాలనీ మెంబర్?గా నియమించారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి చెప్పేంది సామాజిక న్యాయం చేసేది ఆటవిక న్యాయం అని ఆరోపించారు. లంబాడా ప్రాతినిథ్యం లేని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ఏకైక కేబినెట్ రేవంత్ రెడ్డిదేనన్నారు. కాంగ్రెస్ పార్టీలో అగ్రవర్ణాలకు ఒక న్యాయం పేదలకు మరో న్యాయం కొనసాగుతోందన్నారు.

## బీజేపీకి అనుబంధ సంస్థగా మారిన ఎన్నికల సంఘం

తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ఎన్నికల కమిషన్ కూడా బీజేపీకి అనుబంధ సంస్థగా మారిందని విమర్శించారు. మంగళవారం హైదరా బాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ.. తాము ప్రతి ఓటు హక్కు కాపాడాలని చూస్తున్నామని అన్నారు. ఎన్నికల సంఘం గైడ్‌లైన్స్‌తో చాలా నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈసీ ఉదాసీనంగా చూడటం కరెక్ట్ కాదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ 3.38 కోట్ల ఓట్లు ఉన్నాయని గుర్తు చేశారు. ఎఎస్‌బీడీల పేరుతో 22 శాతం ఓట్లు తొలగించారని చెప్పారు. ఓట్ల తొలగింపునకు ప్రధాని మోదీతోపాటు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా బాధ్యత వహించాలని అన్నారు. పేద ప్రజల ఓట్లు తొలగిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలను 35 వేల మందిని నియమించిందని తెలిపారు. కానీ ఈసీ మాత్రం13,100 మందిని ఇచ్చినట్లు చూపిస్తుందని చెప్పారు. సామాన్యుడి ఓటు తొలగించే ప్రయత్నం చేస్తున్నారంటూ ఈ సందర్భంగా ఈసీపై నిప్పులు చెరిగారు. 2002లో ఓటు వేసి ఉండాలని కండిషన్‌తో చాలా మంది ఎనుమరేషన్ పామ్స్ ఇవ్వలేక పోయారని చెప్పుకొచ్చారు.దీంతో వారిని కూడా ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తున్నారని వివరించారు. అన్ మ్యాపుడ్ ఓట్లు 32,37000 ఉన్నాయని అన్నారు. అలాగే 60,50,000 ఓట్లు సందేహంగా ఉన్నాయని చూపిస్తున్నారని పేర్కొన్నారు. దాంతో 92 లక్షల ఓట్లు ప్రశ్నార్ధకంగా మారాయని ఆవేదనతో అన్నారు. 1.60 కోట్ల ఓట్లు ఎందుకు క్వచ్చన్ మార్క్ పెట్టారో చెప్పాలంటూ ఈసీని తెలంగాణ పీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. దేశంలో ఓటు హక్కును తొలగించే అధికారం మీకు ఎవరు ఇచ్చారంటూ ఈసీని ఆయన సూటిగా ప్రశ్నించారు.ప్రతి పౌరుడి ఓటు కాపాడాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేస్తోందని అన్నారు. తెలంగాణలో ఎస్ఐఆర్‌కు ఇంకా సమయం ఇవ్వాలని ఈసీని డిమాండ్ చేశారు. అర్హులైన అందరికీ ఓటు హక్కు కల్పించాలని ఈసీని తెలంగాణ పీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు.

## రెండో రోజు కూడా ప్రభుత్వం తోకముడిచింది

డీఎస్సీ అక్రమాలపై విచారణకు భయపడి ప్రభుత్వం మళ్లీ పారిపోయిందని ఆక్షేపించారు. మంగళవారం, ఆగస్టు 18వ తేదీన్ర శాసనమండలి సమావేశాలు వాయిదా పడ్డ అనంతరం మీడియా పాయింట్ వద్ద బొత్స మాట్లాడారు. పెద్ద పెద్ద మాటలు మాట్లాడే పెద్దలు చర్చ కోరితే పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. డీఎస్సీలో అక్రమాలకు ఆధారాలున్నా స్పందించడం లేదని బొత్స మండిపడ్డారు. అసలు మెరిట్ లిస్ట్ ఎందుకు పెట్టలేదని అడిడితే సమాధానం లేదన్నారు. 'ప్రజల సమస్యలే తమకు ముఖ్యమని కబుర్లు చెబుతున్నారు. రెండులరోజులు పొడిగించైనా చర్చిద్దామంటే మాట్లాడటం లేదు. డీఎస్సీలో అక్రమాల పై విచారణకు భయపడపతున్నారంటేనే అనుమానాలు బలపడుతున్నాయి. డీఎస్సీలో 3% కోటా ఇచ్చారు. జీవోలు మార్చి స్పోర్ట్స్ కోటాలో నియామకాలు జరిపారు. ఆ తర్వాత జీవోలు రద్దు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన జీవోలకు ప్రాధాన్యం లేకుండా చేశారు. మా ప్రశ్నలు కరెక్ట కాదంటే చర్చకు రండి. చర్చ కోసం అడుగుతూనే ఉన్నాం. చర్చ పెట్టండి అర్ధరాత్రైనా మేం సభలోనే ఉంటాం. డీఎస్సీ పై చర్చ జరగాలి. మా ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి. డీఎస్సీ అక్రమాల పై సీబీఐ విచారణ జరిపించాలి. లోకేష్ తన పదవికి రాజీనామా చేయాలి. వ్యవసాయ మంత్రి లేకుండానే వ్యవసాయం పై సభలో చర్చిస్తారట. మా డిమాండ్ సమంజసమో కాదో ప్రజలే చెప్పాలి.

## కేంద్ర ప్రభుత్వంపై ఖర్గే తీవ్ర విమర్శలు.. విద్యార్థులు, యువత సమస్యలపై సీడబ్ల్యూసీలో కీలక చర్చ



ఢిల్లీ: ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలో ఉన్నత విద్య సామాన్యులకు భారంగా మారుతోందని, ప్రముఖ విద్యాసంస్థలన్నీ క్రమంగా ఆర్ఎస్ఎస్ వ్యక్తుల చేతుల్లోకి వెళు తున్నాయని ఆయన ఆరోపించారు. చదువు పూర్తయిన తర్వాత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు పేపర్ లీకేజీలు, రిక్రూట్‌మెంట్ పరీక్షల కుంభకోణాలే స్వాగతం పలుకుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ, నిర్లక్ష్య వైఖరి వల్ల యువత రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలపాల్సిన దుస్థితి ఏర్పడిందని దుయ్యబట్టారు. పార్లమెంట్ సమావేశాల్లో ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా యువత లేవనెత్తిన అసలైన సమస్యలకు సమాధానం చెప్పకుండా తప్పించుకున్నారని ఖర్గే విమర్శించారు. యువత భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ 'విద్య నుంచి ఉపాధి వరకు రోడ్‌మ్యాప్'ను రూపొందించాల్సి ఉందన్నారు. అలాగే అయోధ్య రామాలయం విరాళాల చోరీ వివాదంపై స్పందిస్తూ, నిధుల గోల్‌మాల్‌పై నిష్పాక్షిక విచారణ జరిపించి బాధ్యులను జవాబుదారీ చేయాలని డిమాండ్ చేశారు.

## పెట్టుబడులే లక్ష్యం.. సీఎం రేవంత్ 10 రోజుల విదేశీ పర్యటన



హైదరాబాద్: తెలంగాణకు పెట్టుబడులు ఆకర్షించడం, విద్యా రంగంలో అంతర్జాతీయ భాగస్వామ్యాలు కుదుర్చుకోవడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. నేటి నుంచి (ఆగస్టు 20) ఆయన యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే), అమెరికాలో 10 రోజుల పాటు పర్యటించనున్నారు. ఈ నెల 30న తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారు. ఈరోజు (ఆగస్టు 19) ఢిల్లీలో జరిగే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో పాల్గొననున్న సీఎం, సమావేశం ముగిశాక రాత్రికి ఢిల్లీ నుంచే నేరుగా లండన్‌కు బయలుదేరనున్నారు. ఆగస్టు 20న లండన్‌లో ఎంఐఎం ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఒవైసీ కుమార్తె వివాహ వేడుకకు కుటుంబ సమేతంగా హాజరవుతారు. పర్యటనలో భాగంగా తొలుత యూకేలో ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, లండన్ యూనివర్సిటీల ప్రతినిధులతో సమావేశమవుతారు. బ్లావట్నిక్ స్కూల్ ఆఫ్ గవర్నెన్స్‌ను సందర్శించడంతో పాటు, ఎమిరేట్స్ స్టేడియంలో ఇంగ్లిష్ ప్రీమియర్ లీగ్ ఫుట్‌బాల్ ప్రెజెంటేషన్‌కు హాజరవుతారు. అనంతరం ఆగస్టు 23న అమెరికాకు బయలుదేరి వెళ్తారు. అక్కడ బోస్టన్‌లోని హార్వర్డ్, ఎంఐటీ క్యాంపస్‌లను సందర్శిస్తారు. నార్త్‌ఈస్టర్న్, వర్జీనియా టెక్ యూనివర్సిటీల ప్రతినిధులతోనూ భేటీ అవుతారు. న్యూయార్క్‌లో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ నిర్వహించే మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ పర్యటనలో అత్యంత కీలకమైన భాగంగా ఆగస్టు 27, 28 తేదీల్లో గ్లోబల్ సీఈవోలు, వెంచర్ క్యాపిటలిస్టులు, బహుళజాతి సంస్థల అధిపతులతో పారిశ్రామిక రౌండ్‌టేబుల్ సమావేశాలు జరగనున్నాయి. ముఖ్యంగా ఐటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఎనర్జీ, డేటా సెంటర్లు, మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించడంపై సీఎం దృష్టి సారిస్తారు. వాస్తవానికి ఈ పర్యటనలో చైనా, జర్మనీలను కూడా చేర్చాలని భావించినప్పటికీ, అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో దానిని యూకే, అమెరికాకే పరిమితం చేశారు. ఈ పర్యటన ద్వారా రాష్ట్ర యువతకు అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది.

## ప్రొఫెసర్లు చేయాల్సిన పని కార్మికులతో.. గ్రూప్-1లో భయంకరమైన అక్రమాలు



అమరావతి: వైకాపా హయాంలో జరిగిన గ్రూప్-1 పరీక్షల్లో భయంకరమైన అక్రమాలు జరిగాయని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అభ్యర్థుల జీవితాలతో ఆటలాడుకున్నారని.. పేపర్లను పూర్తిగా అనర్హులతో దిద్దించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూప్-1 అక్రమాలపై శాసనసభలో జరిగిన చర్చలో సీఎం మాట్లాడారు.

ఇష్టానుసారం వ్యవహరించారు..

"గ్రూప్-1పై నివేదికలు చూస్తే భయంకరమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఏపీపీఎస్సీ నియమాలు, నిబంధనలను పూర్తిగా ఉల్లంఘించారు. పేపర్లు దిద్దే బాధ్యతలను ప్రైవేట్ ఏజెన్సీలకు ఇవ్వడమే తప్పు. ఏపీపీఎస్సీ ఛైర్మన్ ఆమోదం లేకుండా ఏ పనీ చేయకూడదు. పేపర్లు దిద్దడంలో ప్రతి దశలోనూ నిబంధనలు ఉల్లంఘించారు. యూనివర్సిటీ ప్రొఫెసర్లు చేయాల్సిన పనిని కార్మికులతో చేయించారు. ఈ మెయిల్, గూగుల్ డ్రైవ్, వాట్సప్‌లో వివరాలు షేర్ చేసుకున్నారు. ఇష్టానుసారంగా పేపర్లు దిద్దే అధికారం వీరికి ఎవరిచ్చారు? మార్కులు తగ్గించడం.. పెంచడం ఇష్టం వచ్చినట్లు చేశారు. సీఎం ఇంటెలిజెన్స్ ఆఫీసర్‌కు సెక్రటరీ పోస్టు ఇచ్చారు. ఏపీపీఎస్సీ ఛైర్మన్‌ను కట్టడి చేశారు. అభ్యర్థుల ప్రతిభ చూసి ఉద్యోగాలు ఇవ్వలేదు. వ్యవస్థలపై నమ్మకం కోల్పోయేలా ప్రవర్తించారు.

పరీక్ష రాసిన వ్యక్తిని పేపర్లు దిద్దేందుకు..

తొలుత హైదరాబాద్‌లో, రెండోసారి హాయ్‌లాండ్‌లో పేపర్లు దిద్దించారు. హైదరాబాద్‌లో ఎవాల్యుయేషన్ చేసిన వారిలో 25 మంది అనర్హులు. హాయ్‌లాండ్‌లో ఎవాల్యుయేషన్ చేసిన 66 మందీ అనర్హులే. మాన్యువల్ ఎవాల్యుయేషన్ జరగాలి.. డిజిటల్ మూల్యాంకనం వద్దని హైకోర్టు చెప్పింది. భవన నిర్మాణ కార్మికులు, డ్రైవర్లు, ప్లంబర్లతో పేపర్లు దిద్దించారు. ఫ్రీలాన్సర్ మహంకాళి రఘురామ్‌ను నియమించారు. 166 మందిలో 50 మంది డిగ్రీ లెక్చరర్లను వినియోగించారు. గ్రూప్-1 జవాబు పత్రాల్లో ఫ్లూయిడ్‌తో తప్పులు దిద్దకూడదు. కానీ.. 55 చోట్ల తప్పులు సరిచేశారు. 49వేల డూప్లికేట్ ఓఎంఆర్ స్లిప్పులు ప్రింట్ చేశారు. గ్రూప్-1 పరీక్షలు రాసిన లెక్చరర్‌ను కూడా పేపర్లు దిద్దేందుకు పిలిచారు. కోర్టులను పక్కదారి పట్టించేందుకు అధికారులతో తప్పుడు అఫిడవిట్లు వేయించారు. ఖర్చుల కోసం రూ.1.14 కోట్లు ఇచ్చామని పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాలతో సిట్ ఏర్పాటైంది.

వైకాపా హయాంలో అతిపెద్ద స్కామ్

వైకాపా హయాంలో గ్రూప్-1 నిర్వహణ అతిపెద్ద స్కామ్. ఇలాంటి తప్పులు చేయాలంటే భయపడేలా శిక్షలు ఉండాలి. ఎవరైనా ప్రతిభకు పట్టం కట్టాలి.. పైరవీలకు దూరంగా ఉండాలి. ఇలాంటి తప్పులు ఎందుకు చేశారో సమాధానం చెప్పాలి. చేసింది సరైనదే అని చెప్పే దమ్ము, ధైర్యం వైకాపా నేతలకు ఉందా? ఇలాంటి అక్రమాలకు పాల్పడితే ప్రతిభావంతులు నష్టపోతారు. తప్పు చేసిన వారిని శిక్షించే బాధ్యత మనందరిదీ" అని సీఎం చంద్రబాబు అన్నారు.

## హైకోర్టు ఆదేశాలను సైతం ధిక్కరించి తప్పుడు రికార్డుల సృష్టి

తిరుపతిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత రెండు సంవత్సరాల మూడు నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై కక్షపూరితంగా తప్పుడు కేసులు బనాయిస్తూ జైళ్లకు పంపుతున్నారని మండిపడ్డారు. తన కుటుంబానికి సంబంధించిన భూముల విషయంలో హైకోర్టు ఆదేశాలను సైతం లెక్కచేయకుండా, పోలీసులను పావులుగా వాడుకుంటూ తప్పుడు ఎఫ్ఐఆర్‌లు సృష్టించి ప్రభుత్వం ఎంతటి దుర్మార్గానికి ఒడిగట్టిందో ఆధారాలతో సహా కూటమి ప్రభుత్వ తీరును ఆయన మీడియా ముందు ఎండగట్టారు.చంద్రబాబు ప్రభుత్వం గత రెండేళ్లుగా నన్ను నిరంతరం వెంటాడుతూ, వేటాడుతూ అక్రమ కేసులు బనాయిస్తోంది. నా కుటుంబానికి చెందిన భూముల విషయంలో సాక్షాత్తు జిల్లా కలెక్టర్ చేత ఎస్పీకి లేఖ రాయించారు. 22-07-2026న కలెక్టర్ రాసిన ఆ లేఖలో నన్ను 'గుండా' అని సంబోధిస్తూ 'కరుణాకర్ రెడ్డి అండ్ గూన్స్' అనే పదజాలం వాడటం అత్యంత దుర్మార్గం. దాని ఆధారంగా 11-08-2026న ఎస్పీ గారు తిరుచానూరు పోలీస్ స్టేషన్‌కు ఒక మెమో జారీ చేశారు.ఎస్పీ మెమో ఆధారంగా ఆగస్టు 12న కలెక్టరే కంప్లైనెంట్‌గా నాపై క్రైమ్ నంబర్ 253/2026 కింద కేసు నమోదు చేసి వెంటనే ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు. దీనిపై మేము హైకోర్టును ఆశ్రయించగా, కలెక్టర్ ఉపయోగించిన భాషపై న్యాయమూర్తి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నాపై తదుపరి చర్యలు ఏవీ తీసుకోకూడదని న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.హైకోర్టు ఆదేశాలతో కంగుతిన్న ప్రభుత్వం వెంటనే రంగంలోకి లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని దించింది. ఆగస్టు 12న నమోదైన ఎఫ్ఐఆర్‌ను ఆగస్టు 13 సాయంత్రానికల్లా ఆన్‌లైన్ నుంచి పూర్తిగా డిలీట్ చేసేశారు. విజయవాడలో సాయికృష్ణను మాయం చేసినట్లే, పోలీసు రికార్డుల్లో ఉన్న ఎఫ్ఐఆర్‌ను సైతం మాయం చేసేశారు. తప్పు జరిగిందని ఈనాడు లాంటి పత్రికల్లో రాయించుకుని, ఆ తప్పును కప్పిపుచ్చుకోవడానికి మరో కొత్త డ్రామాకు తెరలేపారు.తమ తప్పును సరిదిద్దుకునే క్రమంలో తిరుచానూరు సీఐని బెదిరించి, లొంగదీసుకుని చార్జ్ మెమో ఇచ్చారు. అనంతరం తనపల్లి గ్రామంలో సర్వే నంబర్ 478 భూమికి సంబంధించి చెరుకూరి వెంకట ప్రసాద్ అనే ప్రైవేట్ వ్యక్తిని తీసుకొచ్చి, అతనితో నాపై బలవంతంగా ఫిర్యాదు చేయించారు. విచిత్రం ఏమిటంటే.. కలెక్టర్ ఇచ్చిన పాత కేసు క్రైమ్ నంబర్ (253/2026) పైనే సెక్షన్లు మార్చి ఈ కొత్త కేసును కూడా రిజిస్టర్ చేశారు.కలెక్టర్ ఇచ్చిన కంప్లైంట్ ఆగస్టు 12 సాయంత్రం 5 గంటలకు రిజిస్టర్ అయితే, ప్రైవేట్ వ్యక్తి వెంకట ప్రసాద్ ఇచ్చిన కంప్లైంట్ కూడా సరిగ్గా ఆగస్టు 12 సాయంత్రం 5 గంటలకే నమోదైనట్లు రికార్డులు సృష్టించారు. ఒకే క్రైమ్ నంబర్‌తో, ఒకే సమయంలో రెండు వేర్వేరు ఎఫ్ఐఆర్‌లు ఎలా నమోదవుతాయి? ఆగస్టు 12 సాయంత్రం 5 గంటలకు వెంకట ప్రసాద్ తిరుచానూరు పోలీస్ స్టేషన్‌కు వచ్చినట్లు పీఎస్ సీసీ టీవీ ఫుటేజ్ చూపించగలరా ? అని లోకేష్‌కు, పోలీసులకు సవాల్ విసురుతున్నాను. అతన్ని వేరే రోజు పిలిపించి, 12వ తేదీగా బ్యాక్ డేట్ వేసి తప్పుడు రికార్డులు రాశారు.చట్ట ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదైన 24 గంటల్లోగా మేజిస్ట్రేట్‌కు చేర్చాలి.

## ప్రైవేట్ భూములను నిషేధిత జాబితాలో ఎందుకు చేర్చారు?

తీవ్ర విమర్శలు చేశారు.ప్రైవేట్ భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడంపై హరీశ్‌రావు మాట్లాడుతూ.. సంబంధిత భూ యజమానుల నుంచి ఎలాంటి దరఖాస్తులు లేకుండానే ప్రైవేట్ భూములను 22ఏలో ఎందుకు చేర్చారని ప్రశ్నించారు. ఇప్పటికే అర్బన్ ల్యాండ్ సీలింగ్ (ఖుజా)లో పరిష్కారమైన భూములను సైతం నిషేధిత జాబితాలో చేర్చడం వెనుక కారణమేంటని ఆయన నిలదీశారు.ప్రభుత్వ నిర్ణయాల కారణంగా భూముల యజమానులు తమ ఆస్తులను విక్రయించుకోలేక, రిజిస్ట్రేషన్లు చేసుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అలాగే, ప్రజల ఆస్తులపై ప్రభుత్వ తప్పిదాల ప్రభావం పడితే అందుకు బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు.దీంతో ప్రభుత్వ తప్పిదానికి ప్రజలను ఎందుకు శిక్షిస్తున్నారని వారు నిలదీశారు. అయితే, భూముల రికార్డులను పరిశీలించి, అర్హత ఉన్న ప్రైవేట్ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు.సమస్యలను పరిష్కరించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త చిక్కులు సృష్టిస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరి పిచ్చోడి చేతిలో రాయిలా తయారైందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాత్రికి రాత్రే అనేక కాలనీలను 22ఏ నిషేధిత భూముల జాబితాలో చేర్చడం వల్ల సామాన్య ప్రజలు నరకం చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 22ఏ నిషేధిత భూముల జాబితాను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.22ఏ నిషేధిత భూముల వ్యవహారంలో జరిగిన పెద్ద తప్పిదానికి నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంత్రిని పదవి నుంచి తొలగించకపోతే... ముఖ్యమంత్రి, మంత్రులు కలిసే ఈ భూదందా చేశారనే అనుమానాలు ప్రజల్లో మరింత బలపడతాయని వ్యాఖ్యానించారు. పెద్ద తప్పు చేసి ఇప్పుడు క్షమాపణలు చెబితే ప్రజల బాధలు తీరవని, అసలు ఈ భూములను నిషేధిత జాబితాలో చేర్చమని ఆదేశించింది ఎవరో సమాధానం చెప్పాలని నిలదీశారు. ప్రభుత్వం చేసిన తప్పులను అధికారుల మీదికి నెట్టి తప్పించుకోవాలని చూడటం సరికాదని, వారు ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబర్ కూడా పనిచేయడం లేదని విమర్శించారు .భూములను నిషేధిత జాబితాలో పెట్టింది ప్రభుత్వమే కాబట్టి, ప్రజల నుంచి మళ్లీ దరఖాస్తులు తీసుకోకుండా వెంటనే ఆ జాబితా నుంచి తొలగించాలని హరీశ్ రావు స్పష్టం చేశారు. 2008లోనే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం యూఎల్సీని రద్దు చేయడంతో ఆ స్థలాలు పట్టా భూములుగా మారాయని... అలాగే జీఓల ద్వారా మినహాయింపు పొందిన హెచ్ఎండీఏ, హుడా భూములను కూడా ఇప్పుడు 22ఏ లో చేర్చి రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల ప్రజలను వేధిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో కళ్యాణలక్ష్మి పథకం 'సంతానలక్ష్మి'గా మారిపోయిందని, పెళ్లి సమయానికి అందాల్సిన సాయం పిల్లలు పుట్టిన తర్వాత గానీ రావడం లేదని ఎద్దేవా చేశారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, తప్పు చేసిన కాంగ్రెస్ నేతలను చట్టపరంగా బాధ్యులను చేస్తామని హెచ్చరిస్తూ, 22ఏ భూముల అంశంపై కేసీఆర్ నాయకత్వంలో అసెంబ్లీ వేదికగా పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు.భాగంగా రేవంత్ ప్రభుత్వంపై హరీష్ మండిపడ్డారు. 'లక్షలాది ప్రాపర్టీలు **22-A**లో పెట్టారు. రిజిస్ట్రేషన్ ఛార్జీలు తీసుకొన్న తర్వాత మీ ల్యాండ్ రిజిస్ట్రేషన్ కాదు.. ప్రొహిబిటేషన్ లో ఉంది అని చెబుతున్నారు. రేవంత్ ప్రభుత్వం గందరగోళానికి తెరలేపింది. ఎవరి భూమి ప్రొహిబిటేషన్ లో ఉందో తెలియని పరిస్థితి. సీఎం రేవంత్ ఇల్లు కూడా నిషేధిత జాబితాలో ఉంది. అందుకే తొలగించడానికి హడావుడి చేస్తున్నారు. రాష్ట్రం లో 30 పర్సంటేజ్ ప్రభుత్వం నడుస్తుంది.

## వైసీపీ హయాంలో ఫేక్ డేటా.. మేం వచ్చాక ప్రక్షాళన చేశాం

ప్రవేశాలు పెరిగాయని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో ఫేక్ డేటా కారణంగా ప్రవేశాల సంఖ్య తప్పుగా నమోదైందని, తాము అధికారంలోకి వచ్చాక దాన్ని సరిచేశామని ఆయన పేర్కొన్నారు. ఈరోజు శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు గణనీయంగా తగ్గాయని విమర్శించారు. 2022-23లో 7.6%, 2023-24లో 3.03%, 2024-25లో 3.24% చొప్పున ప్రవేశాలు తగ్గాయని గణాంకాలతో సహ వివరించారు.ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నకిలీ డేటాను తొలగించామని, అవకతవకలను నివారించామని లోకేశ్ చెప్పారు. ఈ ప్రక్షాళన కారణంగా 2025-26లో ప్రవేశాలు 1.69% తగ్గినట్టు కనిపించినా, 2026-27 విద్యా సంవత్సరానికి వచ్చేసరికి 0.94% మేర ప్రవేశాలు పెరిగాయని స్పష్టం చేశారు. గత రెండేళ్లలో రాష్ట్రంలో ఒక్క ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలను కూడా మూసివేయలేదని మంత్రి సభకు తెలియజేశారు.ఏపీలోని పార్వతీపురం మన్యం జిల్లా సాలూరులో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అకస్మాత్తుగా ప్రహరీ గోడ కూలిపోవడంతో 10వ తరగతి చదువుతున్న అరుణ్ తేజ (15) అనే విద్యార్థి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనతో పాఠశాల ప్రాంగణంలో విషాదఛాయలు అలుముకున్నాయి.స్థానికుల సమాచారం ప్రకారం.. పాఠశాలలో భోజన సమయంలో ఇద్దరు విద్యార్థులు ప్రహరీ గోడ మీద కూర్చున్నారు. అయితే ఆ గోడ ఒకవైపు వాలుగా ఉండటంతో ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ప్రమాదంలో సాలూరు రెల్లివీధికి చెందిన తుపాకుల అరుణ్ తేజ స్పాట్‌లోనే మృతి చెందగా, సొండి యాకూబ్ అనే మరో బాలుడికి గాయాలు అయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే గాయపడిన విద్యార్థిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న విద్యార్థి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు హుటాహుటిన పాఠశాలకు చేరుకున్నారు. చేతికొచ్చిన కుమారుడి మృతితో వారు కన్నీరుమున్నీరుగా విలపిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. స్కూల్ గోడ కూలడానికి గల కారణాలపై అధికారులు విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ.. పాఠశాలలోనే అరుణ్ తేజ మృతదేహంతో కుటుంబ సభ్యులు ధర్నాకు దిగారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.ఈ ఘటనపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. పదో తరగతి విద్యార్థి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. 'బంగారు భవిష్యత్తు ఉన్న విద్యార్థి మరణం నన్ను కలచి వేసింది. గాయపడిన మరో విద్యార్థికి తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు ఇచ్చాను. అరుణ్ తేజ కుటుంబాన్ని ఆదుకుంటాం.

## బాలకృష్ణ అభిమాని, టీడీపీ కార్యకర్త శంకరప్ప కన్నుమూత



మంత్రాలయం, శివ సూర్య, ఆగస్టు 19:మంత్రాలయం మండలం మాధవరం గ్రామానికి చెందిన బాలకృష్ణ అభిమాని మరియు టీడీపీ కార్యకర్త శంకరప్ప అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు మంత్రాలయం మండలం సీనియర్ నాయకుడు, మాధవరం గ్రామ మాజీ సర్పంచ్ రఘునాథ్ రెడ్డి బుధవారం శంకరప్ప భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ శంకరప్ప పార్టీ కోసం, బాలయ్య అభిమాన సంఘం కోసం చేసిన సేవలు మరువలేనివని, ఈ కష్ట సమయంలో టీడీపీ కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బాలకృష్ణ అభిమానులు పాల్గొని సంతాపం తెలిపారు.



## రాచుమర్రి మోడల్ స్కూల్‌లో టీజీటీ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

మంత్రాలయం, శివ సూర్య, ఆగస్టు 19:మంత్రాలయం మండలం రాచుమర్రి మోడల్ స్కూల్‌లో తెలుగు టీజీటీ తాత్కాలిక అతిథి ఉపాధ్యాయ పోస్టు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానించినట్లు ప్రిన్సిపల్ అశోక్ నాయక్ తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో బీఈడీ లేదా తెలుగు పండిట్ ట్రైనింగ్ పూర్తి చేసి, టెట్ ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు అర్హులన్నారు. ఆసక్తి ఉన్నవారు ఆగస్టు 21వ తేదీ లోపు విద్యార్హత ధ్రువపత్రాలతో దరఖాస్తు సమర్పించాలని సూచించారు.

## బీసీలకు 34% రిజర్వేషన్.. చరిత్ర సృష్టించిన చంద్రబాబు సర్కార్



మంత్రాలయం, శివ సూర్య ,ఆగస్టు 19:స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని మంత్రాలయం టీడీపీ ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి హర్షించారు. కేబినెట్ సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేయడం బీసీల చిరకాల ఆకాంక్ష నెరవేరినట్లేనని అన్నారు. గ్రామ పంచాయతీల నుండి జిల్లా పరిషత్‌లు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల వరకు బీసీలకు రాజకీయంగా సముచిత స్థానం దక్కేలా ఈ నిర్ణయం ఉపయోగపడుతుందని రాఘవేంద్ర రెడ్డి పేర్కొన్నారు. "బీసీలకు అధిక ప్రాతినిధ్యమే బలమైన గ్రామ స్వరాజ్యానికి పునాది" అని స్పష్టం చేశారు. ఎన్నో దశాబ్దాలుగా బీసీలు కోరుకుంటున్న రిజర్వేషన్లను అమలు చేసి చూపిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ నిర్ణయం ద్వారా యువతకు, మహిళలకు నాయకత్వ అవకాశాలు మరింత పెరుగుతాయని, బీసీ సమాజం సీఎం చంద్రబాబు నాయుడుకి ఎప్పటికీ రుణపడి ఉంటుందని ఆయన తెలిపారు.

## వైసీపీని వీడిన తాండ..
## చంద్రబాబు పాలనపై నమ్మకంతో 50 కుటుంబాల చేరిక



మంత్రాలయం శివ సూర్య ఆగస్టు 19: మంత్రాలయం నియోజకవర్గంలో టీడీపీకి మరో భారీ బలం చేకూరింది. మండలంలోని పరమాన్ దొడ్డి తాండ నుండి 50 కుటుంబాలు ఏకంగా వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. మంత్రాలయం టీడీపీ ఇంచార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి, బోయ ఈరన్న, భీమా నాయక్, గోవింద నాయక్, వీర నాయక్, దుర్గ నాయక్, బోయ ఇంద్ర, రాము నాయక్, బోయ రాజు తదితరులు టీడీపీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన, భవిష్యత్తు నాయకుడు మంత్రి నారా లోకేష్ బాబు విజన్, మా నియోజకవర్గంలో ఇంచార్జి చేస్తున్న సేవలపై పూర్తి నమ్మకంతోనే టీడీపీలోకి వచ్చాము" అని తెలిపారు. వైసీపీ హయాంలో తాండల అభివృద్ధి పూర్తిగా మరుగున పడిందని, ఇప్పుడు టీడీపీతోనే తమ భవిష్యత్తు బాగుంటుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని కుటుంబాలను టీడీపీలోకి తీసుకువచ్చి మంత్రాలయం నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు.

## మంత్రాలయం బీసీ సెల్ అధ్యక్షుడిగా చిన్న బీమా నియామకం



మంత్రాలయం, శివ సూర్య, ఆగస్టు 19:మంత్రాలయం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడిగా మంత్రాలయానికి చెందిన చిన్న బీమాను నియమిస్తూ టీడీపీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. పార్టీ బలోపేతం, బీసీ వర్గాలకు మరింత చేరువ కావడంలో భాగంగా ఈ నియామకం జరిగినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మంత్రాలయం టీడీపీ ఇంచార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి సమక్షంలో చిన్న బీమాకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ "చిన్న బీమా పార్టీకి అంకితభావంతో పని చేస్తున్నారు. బీసీల సమస్యలపై అవగాహన ఉంది. ఆయన నాయకత్వంలో బీసీ సెల్ మరింత బలోపేతం అవుతుంది" అని అన్నారు. నియామకం అనంతరం చిన్న బీమా మాట్లాడుతూ "నాపై నమ్మకంతో అవకాశం ఇచ్చిన పార్టీ అధిష్టానానికి, ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డికి కృతజ్ఞతలు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ బాబు ఆశయాలను గ్రామగ్రామానకు తీసుకెళ్తాను. బీసీల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తాను. పార్టీని బలోపేతం చేయడానికి నా శక్తి మేరకు కృషి చేస్తాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీసీ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్న బీమా నియామకంతో మంత్రాలయం నియోజకవర్గంలో బీసీ వర్గాల్లో టీడీపీకి మరింత మద్దతు లభించే అవకాశం ఉందని పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేశారు.

## రాఘవేంద్ర ఆరాధన ఉత్సవాలకు ట్రాఫిక్ ప్లాన్.. ఆటోలకు ప్రత్యేక స్టాండ్



మంత్రాలయం, శివ సూర్య, ఆగస్టు 19:రాబోయే మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాల నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీసు యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టింది. మంత్రాలయం ఎస్సై మల్లికార్జున ఆటో డ్రైవర్లకు ముందస్తు



కౌన్సెలింగ్ ఇచ్చారు. రాఘవేంద్ర కూడలి నుంచి శ్రీమఠం ముఖద్వారం వరకు ఎక్కడపడితే అక్కడ ఆటోలు ఆపొద్దని, ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు. భక్తులకు అంతరాయం లేకుండా నిర్దిష్ట ఆటో స్టాండ్‌లలోనే ఆటోలు ఆపాలని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ క్రమంలో మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామీజీ, ఎస్సై మల్లికార్జున, ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు కలిసి ప్రత్యేక ఆటో స్టాండ్ కోసం స్థలాన్ని పరిశీలించారు. మంత్రాలయం బస్టాండ్ ఎదురుగా ఉన్న పాత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణను వారికి చూపించారు. ఆటోలు ఇందులోనే నిలపాలని, రోడ్లపై ఎక్కడా ఆటోలు ఆపకూడదని సూచించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థ స్వామీజీ మాట్లాడుతూ "ఆటో డ్రైవర్లకు ఈ స్థలం కేటాయిస్తే విశ్రాంతి కోసం చిన్న షెడ్లు, టాయిలెట్లు, తాగునీటి వసతి వంటి అన్ని సౌకర్యాలు మఠం తరపున కల్పిస్తాము" అని హామీ ఇచ్చారు. ఆరాధన ఉత్సవాలకు వచ్చే లక్షలాది భక్తులకు సేవ చేయడంలో ఆటో డ్రైవర్లు క్రమశిక్షణతో సహకరించాలని కోరారు. ఆటో యూనియన్ నాయకులు పీఠాధిపతి, పోలీసు అధికారుల నిర్ణయాన్ని స్వాగతిస్తూ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ చర్యలతో ఉత్సవాల సమయంలో మంత్రాలయంలో ట్రాఫిక్ సమస్య తగ్గి భక్తులకు సౌకర్యంగా ఉంటుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ భూముల జోలికి వస్తే ఊరుకోం : ఎమ్మార్వో రమాదేవి సీరియస్ వార్నింగ్



మంత్రాలయం, శివ సూర్య ,ఆగస్టు 19:మంత్రాలయం వైయస్సార్ కాలనీ పక్కన ఉన్న వంక పరంబోకు స్థలాన్ని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి బండలు పాతి ఆక్రమణకు పాల్పడ్డారు. ఈ విషయం తహసిల్దార్ రమాదేవి దృష్టికి రావడంతో ఆమె విఆర్వో భీమన్న గౌడ్, స్థానిక పోలీసు అధికారులతో కలిసి సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. అక్రమంగా పాతిన బండలను తొలగించి ఆ స్థలాన్ని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో రమాదేవి మాట్లాడుతూ "ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమించడానికి గానీ, ఆక్రమణకు యత్నించడానికి గానీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా ఉంచి చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పుడు ఈ స్థలాన్ని ఆక్రమించిన వారెవరో గుర్తించేందుకు ఆధారాలు సేకరిస్తున్నాం. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం" అని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ప్రజలు కూడా సహకరించాలని కోరారు.ఈ చర్యలతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## భక్తి భావంతో ముందుకొచ్చిన దాతలు.. అన్నదానానికి మరింత చేయూత కావాలి



మంత్రాలయం, శివ సూర్య, ఆగస్టు 19: మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం అన్నపూర్ణ భోజనశాలకు బెంగళూరుకు చెందిన భక్తుడు అర్జున్ 120 బస్తాల బియ్యం విరాళంగా అందించారు. ఒక్కో బస్తా 26 కిలోల చొప్పున మొత్తం బియ్యం ప్యాకెట్లను బుధవారం ప్రత్యేక వాహనంలో మఠానికి తీసుకువచ్చారు. పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థ స్వామీజీ బియ్యం ప్యాకెట్లకు సంప్రోక్షణ పూజలు చేసి స్వీకరించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి మాట్లాడుతూ "అర్జున్, ఆయన మిత్రులు వేణుగోపాల్, సంగమేశ్, లోకేష్ చేసిన ఈ విరాళం అభినందనీయం. సప్తరాత్రోత్సవాల్లో వేలాది మంది భక్తులకు అన్నప్రసాదం పెట్టేందుకు ఇలాంటి దాతలు మరింత ముందుకు రావాలి. అన్నదానం గొప్ప యజ్ఞం, ప్రతి ఒక్కరూ తమ శక్తి మేరకు సహకరించాలి" అని పిలుపునిచ్చారు. రాఘవేంద్ర స్వామి సప్తరాత్రోత్సవాల్లో భక్తులకు అన్నదానానికి ఈ బియ్యాన్ని ఉపయోగిస్తామని తెలిపారు. అనంతరం దాత అర్జున్, మిత్రులను ఫలమంత్రాక్షతలతో ఆశీర్వదించారు.

## ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా గూడ రామారావు



మెళియాపుట్టి, శివ సూర్య, ఆగస్టు 19: మెళియాపుట్టి మండలం పెద్ద లక్ష్మీపురం గ్రామానికి చెందిన ప్రజాశక్తి జర్నలిస్ట్ గూడ రామారావు జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా నియమితులయ్యారు. వివరాలకు వెళితే.... ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలు మంగళవారం నిర్వహించగా, ఈ ఎన్నికల్లో మెళియాపుట్టి మండలానికి చెందిన జర్నలిస్టు గూడ రామారావుకి జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు సమక్షంలో ఈ నియమాంకం జరిగినట్లు తెలియజేశారు. ఈ నియమాంకంపై పలువురు జర్నలిస్టులు, అభిమానులు, రామారావుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు జర్నలిస్టుల నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ... జర్నలిస్టుల సమస్యలపై, హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు.

## ఇంటింటా తెలుగుదేశం- క్లస్టర్ 04 లో బూత్ నెంబర్ 100,101,102,103 శత శాతం పూర్తి



మెళియాపుట్టి, శివ సూర్య, ఆగస్టు 19: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండేళ్లలో కూటమి ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ.... ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియపరుస్తూ మెళియాపుట్టి మండలం మెళియాపుట్టి గ్రామంలో క్లస్టర్ 04 పరిధిలో బూత్ నెంబర్ 100,101,102,103 బుధవారం నాటికి పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అనపాన రాజశేఖరరెడ్డి, మండల ఐటీడీపీ అధ్యక్షుడు దుక్కశంకర్ రెడ్డి, యువత అధ్యక్షుడు పరమేశ్వర్ రెడ్డి డోర్ టు డోర్ క్యాంపియన్ పూర్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ... పార్టీ నిర్ణయానికి కట్టుబడి పార్టీ ఆదేశాల మేరకు నిరంతరం పార్టీ కోసం, ప్రజల కోసం, శాసనసభ్యులు ఎంజీఆర్ కోసం పనిచేయటానికి సిద్ధంగా ఉన్నామని, నేడు కూటమి ప్రభుత్వం "రెండేళ్ల నమ్మకం -- సంక్షేమ విజయాలు, ప్రజా పాలన -- ఇంటింటికీ అభివృద్ధి" కార్యక్రమంలో పాల్గొని కరపత్రాల ద్వారా ప్రజల వద్దకు వెళ్లి తెలియపరచడం జరిగిందని అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, తల్లికి వందనం, మహిళలకు ఉచితంగా మూడు సిలిండర్లు, శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆటో డ్రైవర్లకు ప్రతి సంవత్సరం 15000 రూపాయలు ఆర్థిక సహాయం, ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం, రాష్ట్రములో 269 అన్న క్యాంటీన్ ద్వారా ఐదు రూపాయలకే పేదలకు భోజనం, పేదలకు ఐదు లక్షల ఇల్లు పంపిణి సిద్ధంగా మరో ఐదు లక్షలు ఇల్లు మంజూరు, గీత కార్మికులకు మద్యం షాపులు, సీఎంఆర్ఎఫ్ ద్వారా లక్షల కుటుంబాలకు ఆర్థిక సహాయం, పేదలకు ఉచిత వైద్యం మొదలగు సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి నిర్వహిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు యూనిట్ ఇన్చార్జులు, బూత్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇన్చార్జిలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## పాతపట్నం శ్రీ నీలమణి దుర్గ వారోత్సవాలు అధికారికంగా నిర్వహించాలని వినతి



మెళియాపుట్టి, శివ సూర్య, ఆగస్టు 19: పాతపట్నం శాసనసభ్యులు అసెంబ్లీ ప్రైవేట్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు బుధవారం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. ముఖ్యముగా పాతపట్నంలో వెలసియున్న ఆంధ్రుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ నీలామణి దుర్గ అమ్మవారి వారోత్సవాలు, దసరా నవరాత్రులను, పెద్ద పండగలను ప్రభుత్వ లంచనాలతో అధికారికంగా నిర్వహించాలని కోరారు. అందుకు దేవాదాయ శాఖ మాత్యులు సానుకూలంగా స్పందించారు. అనంతరం నియోజకవర్గంలో పలు దేవాలయాల నిర్మాణానికి, పునర్నిర్మాణానికి, అభివృద్ధికి దేవాదాయ శాఖ తరపున, తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ తరపున నిధులు వెచ్చించాలని మంత్రివర్యులను ఎమ్మెల్యే ఎంజీఆర్ కోరగా దేవాదాయ శాఖ మాత్యులు సానుకూలంగా స్పందించారు.

## ఘనంగా కొనసాగిన వరుణ యాగ కొనసాగింపు పాదయాత్ర.





అలంపూర్ (శివసూర్య ) దాదాపు 10 కిలో మీటర్లు పాదయాత్ర చేసిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్. కృష్ణ తుంగ భద్ర జలాలతో శివుడి అభిషేకం. వందలాదిగా తరలివచ్చిన రైతులు మహిళలు.ఏడ్ల బండ్లతో డప్పు చప్పుళ్ళతో ఆట పాటలతో కొనసాగిన పాదయాత్ర. ఎల్ నినో కారణంగా వర్షాలు కురవకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చేపట్టిన వరుణ యాగానికి కొనసాగింపుగా జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గం లో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ఈశ్వరమ్మ ఆలయం నుంచి జులేకల్ శివాలయం వరకు పాదయాత్ర చేసి కృష్ణ తుంగభద్ర జలాలతో శివుడి కి అభిషేకం చేశారు.అలంపూర్ నియోజక వర్గం ఏళ్ల. వేళలా పాడి పంటలతో పచ్చగా ఉండాలని కరువు కాటకాలు ఈ ప్రాంత రైతులకు రాకుండా ఉండాలని ఆ వరుణ దేవుడు కృప ఎల్లప్పుడూ ఈ ప్రాంత ప్రజలపై ఉండాలని మనసారా భగవంతుడు నీ ప్రార్థిస్తున్నాను అన్నారు .ఈ కార్యక్రమంలో అన్ని మండలాల మండల అధ్యక్షులు ,జిల్లా నాయకులు,రైతు సంఘాల నాయకు,మహిళలు,రైతులు,మాజీ ,తాజా సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం చేశారు.ూ

## ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్లకు నోటీసులు జారీ చేయాలి.

- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి .




మంచిర్యాల జిల్లా ప్రతినిధి :- ఆగష్టు 19 ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా నో మ్యాపింగ్, అనమలిస్ ఓటర్లకు భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చట్టసి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్




నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముసాయిదా ఓటరు జాబితా, జిల్లాల వారీగా గుర్తించిన మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలీస్ వివరాలు, నోటీసులు జారీ, తదనంతరం విచారణ నిర్వహించే ప్రక్రియపై అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల నమోదు అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నో మ్యాపింగ్, అనమలిస్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అదనంగా 395 మంది ఎఈఆర్ఓ లను కేటాయించి, వారికి కొత్త లాగిన్లు ఏర్పాటు చేసి, ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్లకు నోటీసులు జారీ చేసి, నిర్ణీత విధానంలో విచారణ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కుమార్ దీపక్మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో గుర్తించిన 1 లక్ష 70 వేల 967 మ్యాపింగ్ కాని, అనామలీస్ ఓటర్లకు నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లు, సంబంధిత సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందిస్తామని తెలిపారు. శిక్షణ అనంతరం అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేసి నోటీసుల జారీ, విచారణ ప్రక్రియను నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండలాధికారి శ్రీనివాసరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, అన్ని మండలాల తహసిల్దార్లు, సంబంధిత ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వికలాంగుల యాక్ట్ కమిషనర్గా వికలాంగుడినే నియమించాలి.

లేకుంటే మంత్రి నివాసం, గాంధీభవన్ ముట్టడి --- గిద్దె రాజేష్ హెచ్చరిక.



చివ్వెంల, ఆగస్టు 19 రాష్ట్ర వికలాంగుల యాక్ట్ కమిషనర్గా వికలాంగుడినే నియమించాలని, సకలాంగుడిని నియమిస్తే సహించేది లేదని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వికలాంగుల సమస్యలను ప్రత్యక్షంగా అనుభవించిన వారికే వాటిపై పూర్తి అవగాహన ఉంటుందని, వికలాంగుల హక్కుల చట్టం--2016 సమర్థవంతంగా అమలు కావాలంటే కమిషనర్గా వికలాంగుడినే నియమించాలని ఆయన అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం గుంపుల గ్రామంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు అధ్యక్షతన నిర్వహించిన గ్రామ ముఖ్య నాయకుల సమావేశానికి గిద్దె రాజేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల యాక్ట్ కమిషనర్గా సకలాంగుడిని నియమిస్తే తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల పెన్షన్ను రూ.6,000కు పెంచాలని, ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, రాష్ట్రంలోని వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు.వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా, శిశు సంక్షేమ శాఖ నుంచి వేరు చేసి ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించేలా అసెంబ్లీలో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఈ డిమాండ్లను పరిష్కరించకపోతే కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల హామీల సాధన కోసం భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని గిద్దె రాజేష్ హెచ్చరించారు. అవసరమైతే రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ నివాసంతో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం గాంధీభవన్ను ముట్టడించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజాస్వామ్యబద్ధమైన ఉద్యమం చేపడతామని తెలిపారు.ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, జిల్లా అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి, సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు మున్నా మధు యాదవ్, రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి తదితరులు పాల్గొన్నారు.

## కృత్రిమ ఎరువుల వాడకం తగ్గించాలి

## వ్యవసా సహాయ సంచాలకులు అంజని మిశ్రా



మంథని, 19 ఆగష్టు : మంథని మండలం సూర్యపల్లి రైతు వేదికలో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ద్వారా నూనె గింజల సాగు, ప్రకృతి వ్యవసాయం, కిచెన్ గార్డెనింగ్పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు అంజనీ మిశ్రా, కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ వినోద్, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజనీ మిశ్రా మాట్లాడుతూ కృత్రిమ ఎరువుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి డాక్టర్ నవ్య నూనె గింజల సాగు, కిచెన్ గార్డెనింగ్పై రైతులకు అవగాహన కల్పించారు. కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ వినోద్ మాట్లాడుతూ కూరగాయల సాగు విస్తీర్ణాన్ని పెంచడంతో పాటు పప్పు దినుసుల సాగును ప్రోత్సహించాలని వివరించారు.

## వేదాల సారాంశం సమాజానికి ఆదర్శం

## చతుర్వేద పరిచయం' పుస్తక ఆవిష్కరణలో మంత్రి పొంగులేటి

ఉమ్మడి ఖమ్మం జిల్లా)మన సనాతన ధర్మానికి ముఖ్యాధారాలైన నాలుగు వేదాలు, ఉపనిషత్తులలోని అమూల్యమైన ఆధ్యాత్మిక విషయాలను సామాన్య ప్రజలకు సైతం అర్థమయ్యేలా సులభ శైలిలో అందించడం అభినందనీయమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం వీడీఓ కాలనీకి చెందిన విశ్రాంత దేవాదాయ శాఖాధికారి (ఈఓ) ఇందూరు కృష్ణమాచారి రచించిన 'చతుర్వేద పరిచయం' అనే ఆధ్యాత్మిక గ్రంథాన్ని మంత్రి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. సాధారణంగా చదవడానికి కఠినంగా ఉండే వేదాలలోని ముఖ్యాంశాలను అధ్యయనం చేసి, వాటి సారాంశాన్ని సమాజానికి ఉపయోగపడేలా పుస్తకరూపంలో తీసుకురావడం శుభపరిణామమన్నారు. ఈ గ్రంథం ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పెంపొందించడానికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రచయిత ఇందూరు కృష్ణమాచారి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మిక్కిలినేని నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుద్యోగ సమస్యలపై మహాధర్నాను జయప్రదం చేయాలి

ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి.. ఉద్యోగ నోటిఫికేషన్లు క్రమం తప్పకుండా విడుదల చేయాలి




సత్తుపల్లి :రాష్ట్రంలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఖమ్మం కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని నిరుద్యోగ కొలికపోగు సర్వేశ్వరరావు, సీపీఎం పార్టీ సత్తుపల్లి పట్టణ కార్యదర్శి యువతకు పిలుపునిచ్చారు.ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయడంతో పాటు ఉద్యోగ నోటిఫికేషన్లను క్రమం తప్పకుండా విడుదల చేయాలని, నిరుద్యోగ యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న యువత సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఖమ్మం కలెక్టరేట్ వద్ద నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# కాకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఎస్ఐ, కానిస్టేబుల్ శిక్షణ

- మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి.





మంచిర్యాల జిల్లా ప్రతినిధి :- ఆగష్టు 19 (మందమర్రి మండల కేంద్రంలో కాకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ఉచిత శిక్షణ కేంద్రం ద్వారా ఎస్ఐ, కానిస్టేబుల్ నియామకానికి అవసరమైన శిక్షణను అభ్యర్థులకు అందించడం జరుగుతుందని తెలిపారు. అవకాశం ఉన్న చోట



వచ్చిన ఉద్యోగాన్ని విధిగా నిర్వహించాలని, అభివృద్ధి చెందాలని తెలిపారు. నిరుద్యోగ యువత కొరకు అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ ను ఏర్పాటు చేసి వృత్తి విద్యా కోర్సులను అందించడం జరుగుతుందని, సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. యువతకు ఖరీదైన శిక్షణ భారం కాకూడదనే ఉద్దేశంతో ఉచిత శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విదేశాలలో ఉద్యోగం కొరకు జర్మన్ భాష నేర్చుకుంటున్న అభ్యర్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, విదేశీ ఉద్యోగాలలో రాణించాలని తెలిపారు. ఈ ప్రాంతం నుండి వందలాదిమంది యువత ఉద్యోగాలు సాధించి తమ కుటుంబాలను వెలుగులు నింపాలని తెలిపారు.పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగానికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా విశేషంగా కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి వృత్తి విద్యా శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఎస్ఐ, కానిస్టేబుల్ నియామకాల కొరకు అభ్యర్థులకు శిక్షణ అందించేందుకు ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. పోటీ ప్రపంచంలో ఏకాగ్రతతో శిక్షణ పొంది పట్టుదలతో ఉపాధి కొరకు ప్రయత్నిస్తేనే విజయం సాధించవచ్చని తెలిపారు.

## గిరిజన కుటుంబాల ఆత్మనిర్భరతే లక్ష్యం

## రెడ్డిగూడెంలో 'గ్రామీణ ప్రగతి' ప్రారంభం.. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ







అశ్వరావుపేట ఆర్సీ/ ఆగస్టు 19(గిరిజన కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి కల్పించి, వారిని ఆర్థికంగా స్వావలంబులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా చేపట్టిన 'గ్రామీణ ప్రగతి' కార్యక్రమాన్ని బుధవారం రెడ్డిగూడెం గ్రామంలో ఘనంగా ప్రారంభించారు. నాబార్డ్ సహకారంతో చేస్టడ్ ఎన్జీవో ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ గిరిజన కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి జీవనోపాధి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ప్రభుత్వ పథకాలతో పాటు నాబార్డ్ , స్వచ్ఛంద సంస్థల సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లో స్థిరమైన ఆదాయ మార్గాలను కల్పించి గిరిజన కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని పేర్కొన్నారు.

### 301 గిరిజన కుటుంబాలకు జీవనోపాధి అవకాశాలు

రెడ్డిగూడెం గ్రామంలోని 301 గిరిజన కుటుంబాలకు వారి ఆర్థిక పరిస్థితులు, ఆసక్తులు, స్థానిక వనరులకు అనుగుణంగా వివిధ జీవనోపాధి యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు. ఇందులో భాగంగా మేకల పెంపకం, పాడి పశువుల పెంపకం, కోళ్ల పెంపకం, కుట్టు మిషన్లు, కిరాణా దుకాణాలు, పళ్ల తోటలు, తేనెటీగల పెంపకం, వెదురు ఉత్పత్తుల తయారీ తదితర రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు.

### ఆత్మనిర్భరతే ప్రధాన లక్ష్యం

గిరిజన కుటుంబాలకు తాత్కాలిక సహాయం అందించడం మాత్రమే కాకుండా, వారు స్వయంగా ఆదాయం సమకూర్చుకునేలా చేయడమే 'గ్రామీణ ప్రగతి' కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. స్థానిక వనరులను సద్వినియోగం చేసుకుంటూ చిన్న వ్యాపారాలు, పశుపోషణ, వ్యవసాయ ఆధారిత కార్యకలాపాల ద్వారా కుటుంబాల ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా మహిళలు, యువతకు కూడా ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. కుటుంబాల ఆర్థిక స్థిరత్వంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు.నాబార్డ్ --చేస్టేడ్ సహకారంతో అమలు చేస్తున్న ఈ కార్యక్రమం ద్వారా గిరిజన కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి కల్పించి, వారిని ఆర్థికంగా స్వావలంబులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో నిర్వాహకులు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# విశ్వశాంతిలో ఉచిత కంటి పరీక్షలు.





సత్తుపల్లి ఆర్సి / ఆగస్టు 19 సత్తుపల్లి పట్టణంలో గలవిశ్వశాంతి విద్యాలయంలో మంగళవారం విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. స్థానిక హీరా ఐ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ హీరాలాల్ నేతృత్వంలో ఈ వైద్య పరీక్షలు జరిగాయి.ఈ సందర్భంగా సుమారు 40 మంది విద్యార్థులకు కంటి చూపులో లోపాలు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. కంటి ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన ఆహారపు అలవాట్లు, పోషకాహారం, కంటి సంరక్షణపై విద్యార్థులకు వైద్యులు అవగాహన కల్పించారు.విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని పాఠశాల నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో విశ్వశాంతి స్కూల్ నిర్వాహకులు పసుపులేటి నాగేశ్వరరావు, సత్యనారాయణ, ఉపాధ్యాయులు, హీరా ఐ కేర్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# నార్పలలో ముమ్మరంగా 'కూటమి ప్రభుత్వ రెండేళ్ల సంక్షేమ ప్రచారం'

ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేసిన జిల్లా నాయకులు

ఆలం వెంకట నరసానాయుడు

రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చడమే సీఎం చంద్రబాబు లక్ష్యం





నార్పల,ఆగస్టు 19( రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధి రంగాల్లో రికార్డు స్థాయి పురోగతి సాధిస్తోందని కూటమి జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు కొనియాడారు.నార్పల మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్-2 లో నిర్వహించిన "రెండేళ్ల నమ్మకం - సంక్షేమం - అభివృద్ధి" డోర్ టు డోర్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు,కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ..గత రెండేళ్లలో ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలును వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆలం వెంకట నరసానాయుడు మాట్లాడుతూ..రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఇందుకోసం సాగునీటి రంగానికి రికార్డు స్థాయిలో రూ.12,484 కోట్లు కేటాయించినట్లు గుర్తుచేశారు.అనంతపురం,కడప,కర్నూలు జిల్లాల్లో సోలార్,విండ్,డిఫెన్స్ ప్రాజెక్టులతో పాటు డ్రోన్ సిటీ, స్టీల్ ప్లాంట్ వంటి భారీ పరిశ్రమలకు శ్రీకారం చుట్టి ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో కూటమి మండల అధ్యక్షులు తలారి కుళ్లాయప్ప,సొసైటీ అధ్యక్షులు మహేష్ నాయుడు,మాజీ మండల అధ్యక్షులు ఎర్రి నాగప్ప,క్లస్టర్ ఇంచార్జ్ పిఎల్.లక్ష్మి నారాయణ,నాయకులు నాగభూషణ,చంద్రబాబు,ఆలయ చైర్మన్ నాగార్జున,యూనిట్ ఇంచార్జ్ నడిమింటి రాము,బాబావలి,బూత్ ఇంచార్జ్ లు ప్రసాద్ నాయుడు,గణేష్,ప్రకాష్ నాయుడు,గోవర్ధన్,గ్రామ కమిటీ అధ్యక్షులు మరియు మండలంలోని సీనియర్ నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వేంపేట్ గ్రామంలో శ్రీ మహాలక్ష్మి మరియు పోచమ్మ ఆలయ నిర్మాణం కొరకు భూమి పూజ

గ్రామ ఆలయ నిర్మాణం అభివృద్ధి కొరకు పాటుపడుతున్న సంఘ సభ్యులు

జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలస్.జగిత్యాల జిల్లా మెట్టు పల్లి మండలం వేంపేట గ్రామంలో



బుధవారం రోజున శ్రీ మహాలక్ష్మి మరియు పోచమ్మ ఆలయాన్ని నిర్మాణం కొరకు భూమి పూజ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వేంపేట గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, అర్చకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఘాట్ నిర్మాణానికి శంకుస్థాపన.

- మంత్రి గడ్డం వివేక వెంకటస్వామి.
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత క్యాతనపల్లిలో రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం.
- క్యాతనపల్లి అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది.
- క్యాతనపల్లి మరింత అభివృద్ధి చేసి ఆదర్శ మునిసిపాలిటీగా తీర్చిదిద్దేందుకు మనమంతా కలిసి పనిచేద్దాం.

మంచిర్యాల జిల్లా ప్రతినిధి :- ఆగష్టు 19 క్యాతనపల్లి మునిసిపాలిటీ 5వ వార్డు అమరవాదిలో రూ.5



లక్షల జనరల్ ఫండ్‌తో నిర్మించనున్న బతుకమ్మ ఘాట్ నిర్మాణ పనులకు మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాజీవ్ చౌక్ నుంచి అమరవాది వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న బైక్ ర్యాలీ ఉత్సాహంగా సాగింది.ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్యాతనపల్లి మునిసిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి సుమారు రూ.100 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు.ప్రజలకు అవసరమైన రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు, మౌలిక వసతులు తదితర సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ క్యాతనపల్లిని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, మహిళలు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకునేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో బతుకమ్మ ఘాట్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు పల్లె రాజు కౌన్సిలర్లు దాముక శిరీష-రమేష్, భీమ మల్లేష్, కూతురు ప్రభాకర్, మాజీ చైర్మన్ జంగం కళ , వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పనాస రాజు, జిల్లా అధికార ప్రతినిధి అబ్దుల్ అజీజ్, కార్యదర్శి గోపతి బానేష్, పట్టణ ఉపాధ్యక్షులు కాసర్ల ప్రకాష్, ప్రధాన కార్యదర్శులు ఏల్పుల సత్యనారాయణ కార్యదర్శి రాపాక రాజు నాయకులు వనం యాదగిరి, రాపాక పోషం, మస్కం సంపత్, రొడ్డ రమేష్ , కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సూరయ్యపల్లె--సీతంపేట రహదారి పనులకు మంత్రుల శంకుస్థాపన



మంథని, ఆగస్టు 19 మంథని మండలం సూరయ్యపల్లె నుంచి కాకర్లపల్లె మీదుగా ముత్తారం మండలంలోని ఇప్పలపల్లి, సీతంపేట, ఖమ్మంపల్లి గ్రామపంచాయతీ పరిధి వరకు 10.8 కిలోమీటర్ల మేర చేపట్టనున్న రహదారి విస్తరణ పనులకు రూ.29.94 కోట్ల నిధులతో బుధవారం శంకుస్థాపన చేశారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రహదారి విస్తరణతో సూరయ్యపల్లె, కాకర్లపల్లె, ఇప్పలపల్లి, సీతంపేటతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నారు. రైతులు వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించేందుకు, విద్యార్థులు, ఉద్యోగులు రాకపోకలు సాగించేందుకు రహదారి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముసుకుల సహేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, ఏఎంసీ చైర్మన్ కుదుదుల వెంకన్న, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌తో పాటు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు

# ఇది నిజమే. టార్గెట్ జర్నలిజం అంటే ఇప్పుడు 4వ స్థంభాన్నే విరగ్గొడుతున్నారు.

గోవిందు ఆగస్టు 19ప్రజా సమస్యలు రాయాల్సిన కలం, "నెలకు 10 యాడ్స్ తీసుకురా" అనే టార్గెట్ తో కట్టుబడి పోతుంది. అందుకే అవినీతి బయటికి రావడం లేదు. టార్గెట్లతో చస్తున్న జర్నలిజం! ప్రజా సమస్యలు చంపేస్తున్న "టార్గెట్ సిస్టం" - జె ఏ సి చెలిమప్పకళ్యాణదుర్గం: నేటి జర్నలిజం వ్యవస్థలో విలేకరులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పరిస్థితి ఏమిటంటే:టార్గెట్ చేస్తేనే ఉద్యోగం - లేకపోతే తొలగింపు పస్తులతో కుటుంబం - కానీ టార్గెట్ కోసం పరుగులు ప్రజా సమస్యలు రాయలేరులి - అవినీతి, అక్రమాలు బయట పెట్టలేరు జర్నలిజానికి న్యాయం లేదులి - టార్గెట్లతో కలం మూగబోతుంది టార్గెట్ ఒత్తిడి వల్ల అవినీతి, అక్రమాలు, ప్రజా సమస్యలు వెలుగులోకి రాకుండా పోతున్నాయి. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదం.జర్నలిస్టులకు టార్గెట్ విధానం రద్దు చేసి, జీతాలతో గౌరవప్రదమైన జీవనం కల్పించాలని, స్వేచ్ఛగా ప్రజా సమస్యలు రాసే అవకాశం ఇవ్వాలని జె ఏ సి డిమాండ్ చేస్తుంది.టార్గెట్ వల్ల చచ్చేది జర్నలిజమా? ప్రజలా? కలానికి సంకెళ్లు - కుటుంబానికి కడుపు కోత-ఎల్4 పాయింట్లు:టార్గెట్ లేకపోతే తొలగింపులి ప్రజా సమస్యలు రాయడానికి సమయం లేదు అవినీతి అక్రమాలు వెలుగులోకి రావడం లేదు పస్తులతో జర్నలిస్టు - పరువుతో యాజమాన్యండిమాండ్: -టార్గెట్ సిస్టం రద్దు చేయాలి - జర్నలిస్టులకు కనీస వేతనం ఇవ్వాలి-ఎల్ఫుటర్: -పోరాడితేనే పరిష్కారం జె ఏ సి చెలిమప్ప 3. ఈ సమస్యకు పరిష్కారం ఏమిటి సార్?1. కనీస వేతనం - ప్రతి విలేకరికి ప్రభుత్వం నిర్ణయించిన వేతనం తప్పనిసరి2. టార్గెట్ రద్దు - యాడ్స్, కలెక్షన్ కు బదులు కంటెంట్ క్వాలిటీ చూడాలి3. ప్రెస్ కార్డ్ ం గుర్తింపు - నిజమైన జర్నలిస్టులకు మాత్రమే గుర్తింపు4. జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ ప్రమాద బీమా, కుటుంబ భద్రత

# పులకరించిన కురాకులపల్లి.. బడుగు బలహీన వర్గాల నేత బెస్తరపల్లి జీకే కృష్ణమూర్తి కి గజమాలతో అపూర్వ స్వాగతం!

గోవిందు ఆగస్టు 19కిలోమీటర్ మేర ఊరేగింపుగా భుజంపై మోస్తూ అభిమానాన్ని చాటుకున్న గ్రామస్తులు, యాదవ సోదరులుకంబదూరు మండల పరిధిలోని కురాకులపల్లి గ్రామం ప్రజాభిమానంతో పులకించిపోయింది.బడుగు, బలహీన వర్గాల నేత బెస్తరపల్లి జీకే కృష్ణమూర్తి గ్రామానికి విచ్చేసిన సందర్భంగా స్థానిక గ్రామస్తులు, యాదవ సోదరులు ఆయనకు కనీవినీ ఎరుగని రీతిలో ఘన స్వాగతం పలికారు. ఆయన రాకతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.గ్రామ పొలిమేరల వద్దకు చేరుకున్న బెస్తరపల్లి జీకే కృష్ణమూర్తి కి యువకులు, గ్రామ పెద్దలు టపాసులు పేలుస్తూ, బాణాసంచా మోతల నడుమ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం భారీ గజమాలతో ఆయన్ను ఘనంగా సత్కరించారు. పూల వర్షం కురిపిస్తూ, జయజయధ్వానాల మధ్య ఊరేగింపుగా గ్రామంలోకి ఆహ్వానించారు.

## భీమవరం నియోజవర్గం 32 వ వార్డులో టిడిపి డోర్ టు డోర్ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు

9 భీమవరం నియోజవర్గం 32 వ వార్డు లో టిడిపి డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్న కోళ్ల నాగేశ్వరరావు ఈ సందర్భంగా ప్రభుత్వం నుండి సంక్షేమాన్ని అభివృద్ధిని వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో భూపతి రాజు బుజ్జి రాజు బొక్క శ్రీనివాసరావు సత్యనారాయణ రాజు కోరటాని అజయ్ బోడ సింగ్ గీ రీ బొండాల మౌనిక అను రావూరి కృష్ణారావు గోడపాటి బాబురావు రాజు నాయుడు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు

# కర్నూలులో హైకోర్టు బెంచ్ శాశ్వతంగా ఏర్పాటు చేయాలి కళ్యాణదుర్గంలో న్యాయవాదుల నిరసన

ఆగస్టు 19రాయలసీమ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన కర్నూలు హైకోర్టు బెంచ్‌ను శాశ్వతంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ కళ్యాణదుర్గం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన చేపట్టారు.ప్రధాన డిమాండ్లు దూరభారం తగ్గించాలి: రాయలసీమ ప్రాంత వాసులు కేసుల విచారణ కోసం అమరావతికి వెళ్లడం తీవ్ర వ్యయప్రయాసలతో కూడుకున్నదని, కర్నూలులో బెంచ్ ఏర్పాటుతోనే ప్రజలకు న్యాయం చేరువవుతుందని పేర్కొన్నారు.ప్రాంతీయ సమతుల్యత: వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో న్యాయవ్యవస్థ సమతుల్యత సాధించాలంటే శాశ్వత బెంచ్ తప్పనిసరని న్యాయవాదులు స్పష్టం చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చర్యలు: హైకోర్టు బెంచ్ ఏర్పాటు దిశగా ప్రభుత్వం త్వరితగతిన అధికారిక చర్యలు పూర్తి చేసి, శాశ్వత బెంచ్ ఏర్పాటును వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్‌లో చేరిన కుప్పం మైనారిటీ నేతలు

: కుప్పం పట్టణానికి చెందిన ఇద్దరు మైనారిటీ వర్గాల నేతలు తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం చిత్తూరు జిల్లాలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో రాష్ట్ర స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ కమలాకర్, డీసీసీ అధ్యక్షుడు రమేష్‌బాబు సమక్షంలో ఇమ్రాన్, రహమతుల్లా కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా కుప్పం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆవుల గోపి మాట్లాడుతూ.. కుప్పం పట్టణానికి చెందిన ఇమ్రాన్, రహమతుల్లా తమ టీడీపీ సభ్యత్వాలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాల పట్ల ఆకర్షితులై వారు పార్టీలో చేరారని పేర్కొన్నారు. కాంగ్రెస్‌లో చేరిన నేతలను జిల్లా నాయకులు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# షాదీ మహల్ పునరుద్ధరణ పనులు పరిశీలించిన కడ ప్రాజెక్ట్ డైరెక్టర్

కుప్పం ప్రాంతంలో చేపడుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మట్, ఐఏఎస్ పలు ప్రాంతాల్లో పర్యటించారు. షాదీ మహల్ పునరుద్ధరణ పనులు పరిశీలించారు. కుప్పం షాదీ మహల్‌ను సందర్శించిన ప్రాజెక్ట్ డైరెక్టర్, అక్కడ జరుగుతున్న పునరుద్ధరణ పనుల పురోగతిని పరిశీలించారు. ముస్లిం సోదరులు వివాహాలు, ఇతర శుభకార్యక్రమాలు నిర్వహించుకునేందుకు వీలుగా షాదీ మహల్‌ను అభివృద్ధి చేయాలనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్ష మేరకు ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే షాదీ మహల్ పునరుద్ధరణ పనులు దాదాపు పూర్తికాగా, ముస్లిం సమాజ ప్రతినిధులు మరికొన్ని అదనపు సౌకర్యాల ఏర్పాటుకు విజ్ఞప్తి చేశారు. వారి సూచనలను పరిశీలించిన ప్రాజెక్ట్ డైరెక్టర్, అవసరమైన సౌకర్యాల్లో అధిక భాగాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాబోయే కొద్ది కాలంలోనే ముస్లిం కుటుంబాలు వివాహాలు, ఇతర శుభకార్యక్రమాలను ఈ షాదీ మహల్‌లో నిర్వహించుకునేలా పనులను పూర్తి చేయడమే ముఖ్యమంత్రి ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా షాది మహల్ చైర్మన్ సర్దార్ భాష మాట్లాడుతూ.. షాది మహల్లో సౌకర్యాలకు కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ ను విజ్ఞప్తి చేయడంతో ఆయన 25 లక్షల రూపాయలు షాది మహల్ పనులను చేయడానికి కేటాయిస్తారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడ అడ్వైజర్ రాజు కుమార్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, షాది మహల్ డైరెక్టర్లు నూర్, బాబు, షానాజ్ తదితరులు పాల్గొన్నారు.

# "రైతు లేని దేశం, రాజు లేని రా జ్యం తో సమానం".. ---లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె.లక్ష్మిపతి గౌడ్...




నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ స ర్వీసెస్ సంస్థ సెక్రటరీ వింధ్య నా యక్ సీనియర్ సివిల్ జడ్జి ఆదే శాల మేరకు నారాయణపేట టౌ న్ లోని పగిడిమర్రిగ్రామంలో న్యా య విజ్ఞాన సదస్సు నిర్వహించ డం జరిగింది. ఈ సదస్సును లీగ ల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. ల క్ష్మిపతి గౌడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వారు రైతుల తో మాట్లాడుతూ....న్యాయ వ్యవస్థ లో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందని అన్నారు. ప్రజలు వాటిపై అవగా హన కలిగి ఉన్నప్పుడే తమ హ క్కులను నిర్భయంగా పొందుతా రని తెలిపారు.ప్రజలందరుసమా నమే ఉన్నవాళ్లు,పేదవాళ్ళు అని తేడా లేదు, పేదరిక నిర్మూలనా, సంక్షేమ పథకాలు, సామాజిక భ ద్రతాప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు సాధ్యమవు తా యి.రైతు సంక్షేమ పథకాలు ప్రజ లకు వివిధ రకాలైనటువంటి వి శ్వకర్మ యోజన కిసాన్ సమ్మాన్ యోజన, కిసాన్ సమృద్ధి యోజ న పథకాలు ఉన్నాయని ఈ పథ కాల వల్ల లాభాలు రైతులు వాటి ని ఉపయోగించుకోవాలని తెలిపారు. రైతులు సమగ్ర వ్యవసా యంపై దృష్టి పెట్టాలని చిన్న స న్న కారు రైతులు ఎక్కువగా తె లంగాణలో పంటలతో పాటు పా డి పశువులు గొర్రెలు మేకలు, కో ళ్లు చేపలు పట్టుపురుగులు వగై రా పెంపకం చేపడితే కచ్చితంగా భూసారాన్ని కాపాడు కోగలము అన్నారు. సమగ్ర వ్యవసాయ వి ధానం వల్ల రైతుకు ఒకదాని లో నష్టపోయిన మరొకదానిలో రాబ డి వచ్చి ఆర్థికంగా నిలుచుకునే అవకాశం ఉంటుందనిఅన్నారు. రైతులు కొనుగోలు చేసే విత్తనా లు పురుగు మందులు కొను గో లు చేసినప్పుడు తగిన రసీదులు తీసుకున్నట్లు అయితే నష్టం జరి గినప్పుడు మీరు సంబంధిత కం పెనీలపై నష్టపరిహార ధావాలు వే సుకోవచ్చని తెలిపారు. జిల్లావిని యోగదారుల ఫోరంను ఆశ్రయిం చవచ్చని సూచించారు. జిల్లా లీ గల్ సర్వీసెస్ అథారిటీ సంస్థద్వా రా పేదలకు ఉచితన్యాయాన్ని ప్ర జల వద్దకు పొందవచ్చుఅన్నారు పెద్దలు, మీరు దేశానికి అన్నం పె ట్టారు.ఇప్పుడు ప్రభుత్వంమిమ్మ ల్ని చూసుకుంటుంది అన్నారు. ఉచిత న్యాయ సహాయం 1510 0 హెల్ప్ లైన్ పరిష్కారానికి ఒక చట్టం గురించి తెలిపారు, తమ పిల్లలకు చిన్నవయస్సులో పెళ్లి ళ్లు చేస్తే పెద్దవారిదే తప్పుగా త ల్లితండ్రుల నిర్వహణ, స్త్రీ పురుష ఆధిక్యత,మహిళలకు రక్షణ చ ట్టం ఉన్నదని నిత్యవసర సరుకు ల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ యొక్క రసీదులను జాగ్రత్త పరచుకొని నష్టం నీకు వారిని ఎ దుర్కోకుండా తమను తాను కా పాడుకోవాలని తెలిపారు. వరక ట్న వేదింపులు, సఖి సెంటర్, వో ల్డేగే హోమ్, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ ప్రయోజనాల పై అవగాహన న్యాయపరమైన రక్ష ణ, ఎస్సీ, ఎస్టీ ,బీసీ మూడు లక్ష ల ఆదాయం ఉన్నవారు ఉచిత న్యాయ సహాయం పొందవచ్చు మీ యొక్క సమస్యలకు 15100 కు ఫోన్ చేయడం వలన మీ యొ క్క సమస్యలకు పరిష్కారందొరు కుతుంది అని ఫోన్ చేసి తమ స మస్యనుచెప్తే ఈసంస్థలోపరిష్కా రం చూపడం జరుగుతుందని తె లిపారు, అవగాహన కల్పించారు గృహంలో ఇరు పక్షాలు కలిసి జీ వించి,వివాహేతర సంబంధం, ఉ మ్మడి కుటుంబంగా కలిసి జీవిం చే కుటుంబ సభ్యులతో సంబం ధాలు, ప్రతిపాదిత చట్టం ప్రకారం సోదరీమణులు, వితంతువులు, తల్లులు,ఒంటరి మహిళలు లేదా దుర్వినియోగదారుడితోనివసిస్తు న్న మహిళలు చట్టపరమైన రక్ష ణకు అర్హులు, గృహ హింస చట్టా లు, వరకట్న డిమాండ్ల ద్వారా వే ధించడం ఇతర ఆస్తి గురించి వే ధించడం, హాని చేయడం, గాయ పరచడం లేదా అపాయం కలిగిం చడం, వరకట్న నిషేధ చట్టం,19 61తో మొదలై వరకట్నానికి సం బంధించిన హింసను అరికట్టడా నికి అనేక చట్టాలు రూపొందించ బడ్డాయి,ఇది వరకట్నం ఇవ్వడం మరియు స్వీకరించడం నేరంగా మారింది.చట్టాన్ని మరింత బలో పేతం చేయడానికి, రెండు కొత్త సెక్షన్లు-సెక్షన్498 ఏ సెక్షన్ 304 బి.భారతీయశిక్షాస్మృతి (ఐపిసి) లోకి ప్రవేశ పెట్ట బడ్డాయి. గృహ హింస నుండి మహిళల రక్షణ చ ట్టం (పి డబ్ల్యు డి వి ఏ)2005 గృ హ హింస యొక్క నిర్వచనాన్ని శారీరక, భావోద్వేగ, లైంగిక, శబ్ద ఆర్థిక హింసను చేర్చ డానికి మ రింత విస్తృతం చేసిందని అన్నా రు.ఈ కార్యక్రమంలో లీగల్ ఎ యిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మిప తి గౌడ్, క్రాంతి జూనియర్ అడ్వ కేట్,వ్యవసాయ విస్తీర్ణ అధికారి గణేష్ , పంచాయత్ సెక్రటరీ అసి ఫా,గ్రామా సర్పంచ్ ఎండి జాఫర్, పారా లీగల్ వాలంటీర్లు, పెద్దలు, రైతులు, పాల్గొన్నారు.

# ఫోన్ చూస్తే అంత ప్రమాదమా?



మా పాప వయసు ఒక సంవత్సరం. ఆరోగ్యంగా ఉంది. వ్యాక్సిన్ వేయించడానికి హాస్పిటల్‌కి వెళ్లినప్పుడు పిల్లలకు ఫోన్ ఇవ్వడం, టీవీ చూపించడం చేయొద్దని పీడియాట్రీషియన్ చెప్పారు. మా పాప ఇప్పుడిప్పుడే ఫోన్ చూస్తున్నది. ఫోన్ చూస్తే మరీ అంత ప్రమాదమా? దయచేసి సలహా ఇవ్వగలరు? ఇది మంచి ప్రశ్న. ఒకటి నుంచి మూడు సంవత్సరాల వయసులోపు పిల్లల్లో భాష బాగా అభివృద్ధి చెందుతుంది. చుట్టుపక్కల వాళ్లు మాట్లాడే మాటలు వింటూ పిల్లలు భాషను నేర్చుకుంటారు. పిల్లలు ఎన్నిసార్లు మాట్లాడటానికి ఎక్స్‌పోజ్ అయితే అంత మంచిది. దురదృష్టవశాత్తు ఈ తరం పిల్లలు వాళ్ల వయసు ఉన్న చిన్నారులతో కలిసి ఉండే సమయం తగ్గిపోతున్నది. ఫోన్, టీవీకి పరిమితమయ్యే పిల్లల్లో అర్థం చేసుకునే శక్తి తగ్గుపోతుంది. విన్న మాటలను ఏ సందర్భంలో ఎలా మాట్లాడాలన్నా గ్రహింపు శక్తిని కోల్పోతారు. సామాజిక అవగాహన పొందలేరు. అందువల్ల పిల్లల ప్రవర్తనలో విపరీత ధోరణి పెరుగుతుంది. కొందరిలో ఇది ఆటిజానికి దారితీయొచ్చు. మీ పీడియాట్రీషియన్ హెచ్చరించినట్టు.. దయచేసి పిల్లలకు ఫోన్, టీవీ అలవాటు చేయకండి. అది వ్యసనంగా మారుతుంది. చుట్టుపక్కల ఉన్న మనుషులతో మాట్లాడుతూ మాటలు నేర్చుకోవడానికి దూరమవుతారు. కాబట్టి, ఒకటి నుంచి మూడు సంవత్సరాల లోపు పిల్లలు శారీరకంగా, మానసికంగా, సాంఘికంగా ఎదిగేటువంటి ప్రత్యేకమైన స్థితిలో ఉండాలి. వాళ్లు నడవడం, పరుగెత్తడం చేయాలి. సమాజంలో అందరినీ పరిశీలిస్తూ ఉండాలి. ఇతరుల మాటలు, భాషను వినడం వల్ల సమాజాన్ని అర్థం చేసుకుంటారు. ఫోన్, ట్యాబ్, టీవీకి అలవాటైతే అలాంటి అవకాశాన్ని కోల్పోతారు. కాబట్టి వైద్యులు చెప్పిన సలహా పాటించండి. మీకు తెలిసిన వాళ్లకు చెప్పండి. టీవీ, ఫోన్ చూడొద్దని చెప్పి, మీరు చూస్తూ ఉంటే.. పిల్లలు మీ మాటలు అంగీకరించరు, ఆచరించరు. కాబట్టి పెద్దలు కూడా స్వీయ నియంత్రణ పాటించాలి.

# బ్యాక్టీరియా, వైరస్ ఇన్‌ఫెక్షన్లకు పనిచేసే సహజసిద్ధమైన పదార్థాలు.. రోజూ తీసుకుంటే ఎంతో మేలు..

బ్యాక్టీరియా లేదా వైరస్ ఇన్‌ఫెక్షన్లు వచ్చినప్పుడు మనకు భిన్న రకాల రోగాలు వస్తాయి. చాలా మందికి ఈ ఇన్‌ఫెక్షన్లతో ముందుగా జ్వరం వస్తుంది. అది తీవ్రతరం అయ్యాక మనం చికిత్స తీసుకుంటాం. డాక్టర్లు మనకు బ్యాక్టీరియా అయితే యాంటీ బయాటిక్స్, వైరస్ ఇన్‌ఫెక్షన్ అయితే యాంటీ వైరల్ మందులను ఇస్తారు. దీని వల్ల ఇన్‌ఫెక్షన్ తగ్గిపోతుంది. సూక్ష్మ క్రిములను తట్టుకునే శక్తి మనకు లభిస్తుంది. అయితే ఈ ఇన్‌ఫెక్షన్లు వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. కానీ ఇన్‌ఫెక్షన్ ఏదైనా సరే మన ఇంట్లోనే ఉండే కొన్ని పదార్థాలు సహజసిద్ధమైన యాంటీ బయాటిక్స్, యాంటీ వైరల్ మందులుగా పనిచేస్తాయి. కనుక ఇన్‌ఫెక్షన్ వచ్చిన వారు డాక్టర్ ఇచ్చిన మందులతోపాటు ఆయా పదార్థాలను తీసుకోవాలి. దీని వల్ల ఇన్‌ఫెక్షన్ నుంచి త్వరగా బయట పడవచ్చు. జ్వరం కూడా త్వరగా తగ్గిపోతుంది. రోగ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారు.



## అల్లం..

అల్లాన్ని మనం తరచూ వంటల్లో వేస్తుంటాం. దీని వల్ల వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. అయితే అల్లం సహజసిద్ధమైన యాంటీ బయాటిక్, యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటుంది. అలాగే ఇందులో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు కూడా ఉంటాయి. కనుక ఇది ఒక్కటే అనేక ఇన్‌ఫెక్షన్లకు మందుగా పనిచేస్తుంది. అల్లంలో జింజరాల్, టర్పెనాయిడ్స్, షోగోల్స్, జెరుమ్‌బోన్, జింజరోన్ అనే సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. అలాగే శక్తివంతమైన ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. ఇవన్నీ ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. బ్యాక్టీరియా, వైరస్‌లపై పోరాటం చేస్తాయి. కనుక అల్లం రసంను రోజూ తీసుకుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. దీన్ని రోజుకు 2 సార్లు భోజనానికి ముందు ఒక టీస్పూన్ మోతాదులో తాగాలి. దీని వల్ల అన్ని రకాల ఇన్‌ఫెక్షన్లు తగ్గిపోతాయి. ముఖ్యంగా బ్యాక్టీరియా, వైరస్ ఇన్‌ఫెక్షన్‌ల వల్ల వచ్చే జ్వరం తగ్గుతుంది. అల్లం రసం తాగకపోయినా నేరుగా చిన్న అల్లం ముక్కను తీసుకుని నోట్లో వేసుకుని బాగా నమిలి మింగాలి. ఇలా రోజుకు రెండు సార్లు చేస్తున్నా కూడా ఉపయోగం ఉంటుంది.

## ఉల్లిపాయలు..

ఉల్లిపాయలను కూడా మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. ఉల్లిపాయలు లేకుండా అసలు కూరలను చేయరు. ఉల్లిపాయల్లో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. వీటిల్లో సల్ఫర్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఈ సమ్మేళనాలను సిస్టీన్ సల్ఫాక్సైడ్స్ అని పిలుస్తారు. అలాగే ఉల్లిపాయల్లో శక్తివంతమైన ఫ్లేవనాయిడ్స్ కూడా ఉంటాయి. ఇవన్నీ యాంటీ బయాటిక్, యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటాయి. కనుక రోగాలను తగ్గిస్తాయి. రోజూ భోజనంలో పచ్చి ఉల్లిపాయలను రెండు పూటలా తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఉల్లిపాయల్లో ఫైటో న్యూట్రియెంట్స్ సైతం అధికంగా ఉంటాయి. ఇవి ఇన్‌ఫెక్షన్లపై నేరుగా పోరాటం చేస్తాయి. వ్యాధులను తగ్గేలా చేస్తాయి. కనుక బ్యాక్టీరియా, వైరస్ ఇన్ఫెక్షన్లు ఉన్నవారు ఉల్లిపాయలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. వ్యాధులను త్వరగా తగ్గించుకోవచ్చు.

## వెల్లుల్లి, తేనె, పసుపు..

ఉల్లిపాయల్లాగే వెల్లుల్లి కూడా మనకు ఎంతో మేలు చేస్తుంది. దీన్ని కూడా మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. ఇది వంటలకు చక్కని రుచి, వాసనను అందిస్తుంది. వెల్లుల్లిలో ఆల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది బ్యాక్టీరియా, వైరస్‌లపై పోరాటం చేస్తుంది. ఇన్ఫెక్షన్లను తగ్గిస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే రెండు పచ్చి వెల్లుల్లి రెబ్బలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. వీటిని నేరుగా తినవచ్చు. లేదా కాస్త వేయించి కూడా తినవచ్చు. అలాగే తేనె కూడా ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తుంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ వైరల్ గుణాలు ఉంటాయి. ఇవి రోగాలను నయం చేస్తాయి. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోజూ రెండు పూటలా ఒక టీస్పూన్ మోతాదులో తేనెను తీసుకుంటుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. అలాగే ఇన్‌ఫెక్షన్లను తగ్గించడంలో పసుపు కూడా అద్భుతంగా పనిచేస్తుంది. రోజూ రాత్రి పూట ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలలో కొద్దిగా పసుపు కలిపి తాగుతుంటే ఇన్‌ఫెక్షన్లను తగ్గించుకోవచ్చు. ఇలా ఆయా వంటింటి పదార్థాలు ఇన్‌ఫెక్షన్లను తగ్గించడంలో, రోగ నిరోధక శక్తిని పెంచడంలో అద్భుతంగా పనిచేస్తాయి.

# లక్షల్లో వేతనాలు.. ఉంటే చాలు ఈ స్కిల్!




నేడు కృత్రిమ మేధ (ఏఐ) వాయు వేగంతో విస్తరిస్తోంది. ప్రతిరోజూ ఏదో ఒక సరికొత్త ఏఐ టూల్ పుట్టుకొస్తోంది. ప్రతి ఒక్క పనికి ఏఐ చాట్‌బాట్స్ అందుబాటులోకి వస్తున్నాయి. ఇవి చాలా తేలిగ్గా, తక్కువ వ్యయంతో అధిక సమర్థతతో పనిచేస్తున్నాయి. నలుగురు చేయాల్సిన పని ఒక్కరితోనే పూర్తవుతోంది. దీంతో ఇప్పుడు ప్రతి ఒక్క వృత్తిలో సమర్థత పెంపులో ఏఐ నైపుణ్యం అత్యంత ఆవశ్యకంగా మారుతోంది. ఏఐ వృత్తి పరంగా, వ్యక్తిగతంగా పని విధానాలను సమూలంగా మార్చివేస్తోంది. పని ప్రదేశాన్నే కాదు జీవన విధానాలనే మార్చివేస్తున్న కృత్రిమ మేధ నైపుణ్యం.. తాజా సర్వేల్లో టాప్ స్కిల్‌గా నిలుస్తోంది. ఏఐ స్కిల్ ఉన్న నిపుణుల కోసం కంపెనీలు అన్వేషణ సాగిస్తున్నాయి. కృత్రిమ మేధపై పట్టున్న వారికి లక్షల్లో వేతనాలు ఇచ్చేందుకు కూడా వెనుకాడటంలేదు. అందుకే ఇప్పుడు కెరీర్ పరంగా ఏఐ కీలక నైపుణ్యంగా మారింది.

**మరింత విస్తరణ దిశగా**

మైక్రోసాఫ్ట్, మెటా, గూగుల్, ఓపెన్ ఏఐ వంటి పెద్ద టెక్ కంపెనీలు డేటా కేంద్రాలు, ఏఐ మౌలిక వసతులపై బిలియన్ల డాలర్లు వెచ్చిస్తున్నాయి. ఇది రాబోయే రోజుల్లో ఏఐ రంగం మరింతగా విస్తరిస్తుందనేందుకు నిదర్శనమని పేర్కొంటున్నారు. ఇంతటి భారీ స్థాయిలో ఏఐపై పెట్టుబడులు పెడుతున్న కంపెనీలు.. వీటి నిర్వహణకు అవసరమైన మానవ వనరుల నియామకాలు అదే స్థాయిలో చేపట్టనున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. అంటే భవిష్యత్తులో జాబ్ మార్కెట్‌లో కృత్రిమ మేధ కీలకమైన నైపుణ్యంగా మారనుంది.

**తాజా నివేదిక అంచనాలు**

ద వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 'ద ఫ్యూచర్ ఆఫ్ జాబ్ రిపోర్ట్–2025' ప్రకారం.. అన్ని రంగాలను డిజిటల్ టెక్నాలజీ కమ్మేయనుంది. 2030 నాటికల్లా తమ వ్యాపారాలు పూర్తిగా డిజిటల్‌గా మారతాయని భావిస్తున్నట్లు 60 శాతం మంది పేర్కొనడం విశేషం. అత్యాధునిక సాంకేతికత ముఖ్యంగా ఏఐ అండ్ ఇన్ఫర్మేషన్ ప్రాసెసింగ్ 86 శాతం, రోబోటిక్స్ అండ్ ఆటోమేషన్ 58 శాతం, ఎనర్జీ జనరేషన్, స్టోరేజ్ అండ్ డిస్ట్రిబ్యూషన్ 41 శాతం డిజిటల్ మార్పులకు కారణం కానున్నాయి. డిజిటల్ టెక్నాలజీ విస్తరణతో ఏఐ, బిగ్‌డేటా, నెట్‌వర్క్స్ అండ్ సైబర్ సెక్యూరిటీ నైపుణ్యాలకు భారీ డిమాండ్ ఏర్పడనుందని ఈ నివేదిక అంచనావేసింది. డిజిటల్ టెక్నాలజీ విస్తరణతో.. ఏఐ అండ్ మెషిన్ లెర్నింగ్ స్పెషలిస్ట్‌లు, బిగ్ డేటా స్పెషలిస్ట్‌లు, ఫిన్‌టెక్ ఇంజనీర్స్, సాఫ్ట్‌వేర్ అండ్ అప్లికేషన్ డవలపర్స్, అటానమస్ అండ్ ఈవీ స్పెషలిస్ట్‌లు తదితర ఉద్యోగాలకు డిమాండ్ నెలకొంటుందని తాజా పేర్కొంది. మరోవైపు క్లరికల్, సెక్రటేరియల్ ఉద్యోగాలు భారీగా తగ్గనున్నాయి. ముఖ్యంగా క్యాషియర్స్, టికెట్ క్లర్క్స్, డేటా ఎంట్రీ క్లర్క్స్, బ్యాంక్ టెల్లార్ కొలువుల్లో కోతపడనుంది. అత్యంత వేగంగా డిమాండ్ పెరుగుతున్న నైపుణ్యాల్లో ఏఐ అండ్ బిగ్ డేటా టాప్‌లో ఉన్నట్లు ఈ నివేదిక స్పష్టం చేసింది. ఆ తర్వాతి స్థానాల్లో నెట్‌వర్క్స్ అండ్ సైబర్ సెక్యూరిటీ, టెక్నాలజీ లిటరసీ నిలిచాయి. ఈ మూడు టెక్ నైపుణ్యాలతోపాటు 2025%–%2030 మధ్యకాలంలో సృజనాత్మక ఆలోచన (క్రియేటివ్ థింకింగ్) ఒత్తిళ్లను తట్టుకొనే సామర్థ్యం (రెజిలియెన్స్), సరళత్వం–చురుకుదనం (ఫ్లెక్సిబిలిటీ అండ్ ఎజిలిటీ), కుతూహలం (క్యూరియాసిటీ), జీవితాంతం నేర్చుకోవాలి అనే అభిలాష ఉన్న వారికి కంపెనీలు నియామకాల్లో ప్రాధాన్యం ఇవ్వనున్నాయి.

నిపుణుల కొరత

ఏఐ నిపుణుడిగా మారాలంటే.. ఐఐటీల్లో చదవాలి, టాప్ యూనివర్సిటీల నుంచి సర్టిఫికెట్‌లు ఉండాలి అనేది అపోహ మాత్రమే అంటున్నారు నిపుణులు. ఓ వైపు ఏఐ నైపుణ్యాలకు డిమాండ్ పెరుగుతుంటే.. మరోవైపు ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా నిపుణులు అందుబాటులో లేరని నివేదికలు పేర్కొంటున్నాయి. దీంతో మానవ వనరుల నైపుణ్యాలు, కంపెనీల అవసరాల మధ్య తీవ్ర అంతరం నెలకొంది. ఏఐ నిపుణుల కొరత తీర్చేందుకు పెద్ద ఎత్తున అప్‌స్కిల్లింగ్ చేపట్టాలని సూచిస్తున్నారు. ఏఐ రంగంలో ప్రవేశించాలనుకునే వారు వ్యక్తిగతంగా స్వీయ అసెస్‌మెంట్ చేసుకోవాలి. జాబ్ మార్కెట్‌లో డిమాండ్‌కు అనుగుణంగా తమలో నైపుణ్యాలు లేకుంటే వాటిని మెరుగుపరచుకునే దిశగా ప్రయత్నం చేయాలి. మొదట యూట్యూబ్ తదితర ఆన్‌లైన్ మార్గాల ద్వారా ప్రాథమిక అవగాహన పెంచుకోవాలి. ఆ తర్వాత బేసిక్ ఆన్‌లైన్ షార్ట్‌టర్మ్ కోర్సుల ద్వారా ప్రాథమిక అంశాలు నేర్చుకోవచ్చు. స్వయం, ఎన్‌పీటీఈఎల్ తదితర మార్గాల ద్వారా ఐఐటీలు వంటి ప్రముఖ ఇన్‌స్టిట్యూట్స్ అందిస్తున్న ఉచిత కోర్సుల ద్వారా ఏఐపై పట్టు పెంచుకొని జాబ్ మార్కెట్‌లో అవకాశాల కోసం అన్వేషించొచ్చు!!

# రాత్రి పూట త్వరగా భోజనం చేయాలని చెబుతున్న సైంటిస్టులు.. ఎందుకో తెలిస్తే మీరు కూడా అలాగే చేస్తారు..

పూర్వం ప్రజలు రోజూ శారీరక శ్రమ చేసే వారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను కలిగి ఉండేవారు. రోజూ బలవర్ధకమైన ఆహారం తినేవారు. అంతేకాదు రాత్రి పూట త్వరగా భోజనం చేసేవారు. త్వరగా నిద్రించేవారు. ఉదయం త్వరగా నిద్రలేచేవారు. ఇలా అన్ని రకాలుగా వారు ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించేవారు. కనుకనే ఎన్నో ఏళ్ల పాటు వారు ఆరోగ్యంగా జీవించగలిగారు. అయితే అప్పట్లో ప్రజలు అంత ఆరోగ్యంగా ఉండడానికి కారణం పౌష్టికాహారం తీసుకోవడం మాత్రమే కాకుండా రాత్రి పూట త్వరగా భోజనం చేయడమే అని చెప్పవచ్చు. సైంటిస్టులు ఈ విషయంపై అధ్యయనాలు కూడా చేపట్టి వాస్తవమే అని తేల్చారు. ఈ క్రమంలోనే రాత్రి పూట త్వరగా భోజనం చేయాలని, దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని సూచిస్తున్నారు.



**బరువు తగ్గేందుకు..**

రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల అనేక వ్యాధులు, అనారోగ్య సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. భోజనాన్ని కనీసం రాత్రి 7.30 గంటల లోపు ముగించాల్సి ఉంటుంది. రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల శరీర మెటబాలిజం మెరుగు పడుతుంది. దీంతో క్యాలరీలు సులభంగా ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు కచ్చితంగా రాత్రి పూట త్వరగా భోజనం చేయాలి. దీని వల్ల మనం తిన్న ఆహారం నుంచి వచ్చే శక్తిని ఖర్చు పెట్టేందుకు శరీరానికి తగిన సమయం లభిస్తుంది. దీంతో క్యాలరీలు సులభంగా ఖర్చవుతాయి. కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలని చూస్తున్నవారు తప్పనిసరిగా ఈ సూచనను పాటించాల్సి ఉంటుంది. రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల శరీరంలో కొవ్వు అధికంగా చేరకుండా చూసుకోవచ్చని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. దీని వల్ల ఊబకాయం బారిన పడకుండా ఉంటారు.

**క్యాన్సర్ రాకుండా..**

రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల క్యాన్సర్ రాకుండా చూసుకోవచ్చని సైంటిస్టులు చెబుతున్నారు. రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే క్యాన్సర్లు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని అంటున్నారు. త్వరగా భోజనం ముగించే పురుషులకు 26 శాతం వరకు క్యాన్సర్ ముప్పు తగ్గుతుంది. అదే స్త్రీలకు అయితే 16 శాతం వరకు క్యాన్సర్ వచ్చే ముప్పు తగ్గుతుంది. రాత్రి త్వరగా భోజనం చేసి త్వరగా నిద్రించడం వల్ల ఉదయం త్వరగా నిద్రలేస్తారు. దీని వల్ల నిద్రలేమి ఉండదు. పైగా ఉదయం నిద్ర లేచిన వెంటనే యాక్టివ్‌గా ఉన్నట్లు ఫీలవుతారు. శరీరానికి శక్తి లభించినట్లు ఉత్సాహం వస్తుంది. రోజంతా శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. యాక్టివ్‌గా పనిచేస్తారు. ఉత్సాహంగా ఉంటారు. బద్దకం పోతుంది.

**జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..**

రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే జీర్ణ వ్యవస్థకు కావల్సినంత విశ్రాంతి లభిస్తుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయగలుగుతుంది. జీర్ణ వ్యవస్థలో ఉండే అవయవాలు సులభంగా మరమ్మత్తులకు గురవుతాయి. దీని వల్ల జీర్ణ సమస్యలు తగ్గిపోతాయి. ముఖ్యంగా గ్యాస్, అసిడిటీ, మలబద్దకం, అజీర్తి తగ్గుతాయి. అలాగే రాత్రి త్వరగా భోజనం చేస్తే నిద్రించే సమయానికి ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. రాత్రి పూట భోజనానికి, నిద్రకు మధ్య కనీసం 3 గంటల వ్యవధి ఉండాలని వైద్యులు చెబుతుంటారు. కనుక త్వరగా భోజనం చేయడం వల్ల నిద్రకు భంగం కలగదు. పైగా మరుసటి రోజు ఉదయం కూడా త్వరగా నిద్రలేస్తారు. ఇలా ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుంది. ఇక రాత్రి పూట త్వరగా భోజనం చేసేవారికి గుండె జబ్బులు వచ్చే అవకాశాలు సైతం చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. కనుక రాత్రి పూట త్వరగా భోజనం చేస్తుంటే ఎన్నో లాభాలను పొందవచ్చు.

# నకిలీ నెంబర్ ప్లేట్ వాడితే వాహనం సీజ్ తో పాటు క్రిమినల్ కేసు: హైదరాబాద్ సిటీ పోలీసులు

### నెంబర్ ప్లేట్లు మార్చే వారిపై పోలీసుల ఉక్కుపాదం

### ప్రత్యేక తనిఖీల్లో ఆరుగురిపై కేసు నమోదు

### హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్లు మాత్రమే వాడాలని సూచన



వాహన చలానాల నుంచి తప్పించుకోవడానికి నంబర్ ప్లేట్లు మార్చినా, అంకెలు సరిగా కనిపించకుండా ట్యాంపరింగ్ చేసినా ఇక జైలు శిక్ష తప్పదు. నగరంలో నకిలీ నంబర్ ప్లేట్లతో రోడ్లపై తిరుగుతున్న వాహనదారులపై హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. గత వారం రోజులుగా చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో భాగంగా... ఫేక్ ప్లేట్లను వినియోగిస్తున్న ఆరుగురిపై ఏకంగా క్రిమినల్ కేసులు నమోదు చేసి, వారి వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. సుల్తాన్‌బజార్, మెహదీపట్నం, బహదూర్‌పురాలతో పాటు మేడిపల్లి, పెద్దపల్లి, కట్టంగూర్ ప్రాంతాల్లో ఈ కేసులు నమోదయ్యాయి. కొంతమంది నిఘా కెమెరాల నుంచి, ఈ-చలానాల నుంచి తప్పించుకోవడానికి నంబర్లను మార్చడం లేదా వేరే వాహనం నంబర్‌ను వాడుకోవడం లాంటి తీవ్ర నేరాలకు పాల్పడుతున్నట్లు తనిఖీల్లో వెల్లడైంది. పోలీసుల హెచ్చరికల ప్రకారం... ప్రభుత్వం అధికారికంగా ఆమోదించిన 'హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్లు' మాత్రమే వాహనాలకు ఉండాలి. నంబర్ ప్లేట్లపై ఏ విధమైన ఫ్యాన్సీ ఫాంట్లు, స్టిక్కర్లు, దేవుళ్ల బొమ్మలు లేదా నంబర్లను అస్పష్టంగా మార్చే ప్రయత్నాలు చేయకూడదు. నకిలీ ప్లేట్లతో దొరికితే కేవలం ఫైన్‌తో వదిలిపెట్టకుండా, వాహనం సీజ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ట్రాఫిక్ పోలీసులు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.

# ప్రపంచంలో 1970ల నాటికన్నా తీవ్రమైన చమురు సంక్షోభం



సిడ్నీ : 1970ల నాటి రెండు సంక్షోభాల కన్నా తీవ్రమైన చమురు సంక్షోభాన్ని ప్రపంచం ఎదుర్కొంటోందని అంతర్జాతీయ ఇంధన సంస్థ (ఐఇఎ) చీఫ్ ఫతిహ్ బిరోల్ హెచ్చరించారు. కాన్‌బెర్రాలోని నేషనల్ ప్రెస్ క్లబ్ ఆఫ్ ఆస్ట్రేలియాలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ యుద్ధం కారణంగా తలెత్తిన సంక్షోభం, 1973, 1979 నాటి చమురు సంక్షోభాలు మరియు 2022లో ఉక్రెయిన్‌పై రష్యా దాడి ఫలితంగా తలెత్తిన గ్యాస్ కొరతను కూడా మించిపోయిందని అన్నారు. వాస్తవ పరిస్థితుల ప్రకారం.. ఈ సంక్షోభం ప్రస్తుతం రెండు చమురు సంక్షోభాలు మరియు గ్యాస్ పతనం కలిసినట్లుగా ఉందని అన్నారు. హోర్ముజ్ జలసంధిని మూసివేయడం మరియు ఇంధన సౌకర్యాలపై జరిగిన దాడుల కారణంగా ప్రపంచ చమురు సరఫరా రోజుకి సుమారు 11 మిలియన్ బ్యారెళ్ల (బిపిడి) మేర తగ్గిందని, ఇది 1970ల నాటి రెండు సంక్షోభాల కొరత కంటే రెట్టింపును దాటిందని బిరోల్ పేర్కొన్నారు. రష్యా ఉక్రెయిన్‌పై దాడి చేసిన అనంతరం ఏర్పడిన 75 బిలియన్ క్యూబిక్ మీటర్ల కొరతతో పోలిస్తే, లిక్విడ్ సహజవాయువు (ఎల్ఎన్‌జి) సరఫరా సుమారు 140 బిలియన్ క్యూబిక్ మీటర్ల మేర తగ్గిందని అన్నారు. తొమ్మిది దేశాల్లోని సుమారు 40 చమురు సౌకర్యాలు దెబ్బతిన్నాయని చెప్పారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం అతిపెద్ద ముప్పును ఎదుర్కొంటుందని, వీలైనంత త్వరగా ఈసమస్య పరిష్కారమౌతుందని తాను ఆశిస్తున్నానని అన్నారు. అవసరమైతే వ్యూహాత్మక చమురు నిల్వలను విడుదల చేయాల్సిందిగా పలు దేశాలతో తాను చర్చిస్తున్నానని అన్నారు. అయితే ఈ సంక్షోభానికి ఏకైక అత్యంత ప్రధానమైన పరిష్కారం హోర్ముజ్ జలసంధిని తెవరడమేనని స్పష్టం చేశారు.

# ఇథనాల్ కలపకుంటే లీటర్ పెట్రోల్ ధర రూ.125 అయ్యేది: కేంద్రం

### లీటర్‌కు దాదాపు రూ.30 ఆదా అయినట్లు వెల్లడి

### ప్రస్తుతం 20 శాతం ఇథనాల్ మిశ్రమం

### రూ.1.97 లక్షల కోట్ల విదేశీ మారక ద్రవ్యం ఆదా



పెట్రోల్‌లో ఇథనాల్ మిశ్రమం కలపకపోయి ఉంటే ఇటీవల పశ్చిమాసియా సంక్షోభం సమయంలో ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర దాదాపు రూ.125కు చేరేదని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఇథనాల్ బ్లెండింగ్ వల్ల అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరిగినా వినియోగదారులపై భారం పడలేదని పేర్కొంది. ఈ విధానం కారణంగా లీటర్‌కు దాదాపు రూ.30 వరకు ఆదా అయ్యిందని కేంద్ర పెట్రోలియం శాఖ వెల్లడించింది. పశ్చిమాసియా ఉద్రిక్తతల సమయంలో భారత క్రూడాయిల్ బాస్కెట్ ధర బ్యారెల్‌కు 135 డాలర్ల వరకు చేరిందని తెలిపింది. ఆ పరిస్థితిలో ఇథనాల్ మిశ్రమం లేకుంటే పెట్రోల్ ధర రూ.125కు చేరేదని వివరించింది. అయితే ప్రస్తుతం ప్రతి లీటర్‌లో 20 శాతం దేశీయంగా ఉత్పత్తి చేసిన ఇథనాల్‌ను కలపడం వల్ల ఢిల్లీలో పెట్రోల్ ధర రూ.94.77కే పరిమితమైందని పేర్కొంది. ఇథనాల్ బ్లెండింగ్‌తో ముడిచమురు దిగుమతులపై ఆధారపడటం తగ్గుతోందని కేంద్రం వెల్లడించింది. ఇప్పటివరకు ఈ కార్యక్రమం వల్ల రూ.1.97 లక్షల కోట్ల విదేశీ మారక ద్రవ్యం ఆదా అయినట్లు తెలిపింది. అలాగే 950 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా కార్బన్ డైఆక్సైడ్ ఉద్గారాలు తగ్గాయని పేర్కొంది. రైతులు, డిస్టిలరీలకు రూ.1.66 లక్షల కోట్లకుపైగా చెల్లింపులు జరిగాయని వెల్లడించింది. ఆహార భద్రతకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మిగులు ధాన్యాన్నే ఇథనాల్ తయారీకి వినియోగిస్తున్నామని కేంద్రం స్పష్టం చేసింది. ప్రజా పంపిణీ వ్యవస్థ, జాతీయ ఆహార భద్రత చట్టం, సంక్షేమ పథకాల కోసం అవసరమైన ధాన్యాన్ని మళ్లించడం లేదని తెలిపింది. మానవ వినియోగానికి పనికిరాని ధాన్యం, విరిగిన బియ్యాన్ని కూడా ఈ కార్యక్రమంలో వినియోగిస్తున్నట్లు వివరించింది.

# విదేశీ మార్కెట్లోకి కర్ణాటక మామిడి రుచి.. మాల్దీవులకు తొలి ఎయిర్ షిప్‌మెంట్



భారతీయ మామిడి పండ్ల ఎగుమతులను ప్రోత్సహించే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ఇందులో భాగంగా, కర్ణాటకకు చెందిన ప్రసిద్ధ నీలం, తోతాపురి రకాల మామిడి పండ్లను తొలిసారిగా మాల్దీవులకు విమానంలో ఎగుమతి చేశారు. వ్యవసాయ, ప్రాసెస్ చేసిన ఆహార ఉత్పత్తుల ఎగుమతి అభివృద్ధి అథారిటీ (అపెడా) ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పర్యవేక్షించింది. ఈ చొరవతో సీజన్ చివరలో లభించే భారతీయ మామిడి రకాలను అంతర్జాతీయ మార్కెట్లకు పరిచయం చేసినట్లు అయింది. వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఈ వివరాలను అధికారికంగా వెల్లడించింది. జూలై 30న ఒక మెట్రిక్ టన్ను మామిడి పండ్ల సరుకును అపెడా ఛైర్మన్ అభిషేక్ దేవ్ జెండా ఊపి ప్రారంభించారు. కర్ణాటకలోని కోలార్ జిల్లాకు చెందిన 'ప్రకృతిమయ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్' (ఎఫ్‌పీసీ)తో అనుబంధంగా ఉన్న రైతుల నుంచి ఈ పండ్లను నేరుగా సేకరించడం ఈ కార్యక్రమంలోని మరో ప్రత్యేకత. అహల్య దేవి వెంచర్స్ అనే సంస్థ ఈ ఎగుమతి బాధ్యతలను చేపట్టగా, ఈ సంస్థను అశ్విని అనే మహిళా వ్యాపారవేత్త నడుపుతున్నారు. వ్యవసాయ ఎగుమతుల్లో మహిళల భాగస్వామ్యం పెరుగుతోందనడానికి ఇది నిదర్శనమని ప్రభుత్వం పేర్కొంది. నీలం రకం మామిడి తన తియ్యని గుజ్జు, చక్కని సువాసనకు ప్రసిద్ధి చెందగా, తోతాపురి తన ప్రత్యేక ఆకారం, పులుపు-తీపి రుచితో తాజాగానే కాకుండా ఆహార ప్రాసెసింగ్‌కు కూడా అనువుగా ఉంటుంది. ఈ రకాలు సాధారణంగా జూన్ చివరి నుంచి జులై చివరి వరకు అందుబాటులో ఉంటాయి. ఈ ఎగుమతి ద్వారా సాధారణ దేశీయ మార్కెట్లతో పోలిస్తే రైతులకు 50 శాతానికి పైగా అధిక రాబడి లభించిందని ప్రభుత్వం తెలిపింది. రైతు ఉత్పత్తిదారుల సంస్థల ద్వారా రైతులను నేరుగా అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానించడం వల్ల కలిగే ప్రయోజనాలకు ఇది నిలువుటద్దం పడుతోంది. ఈ పరిణామం రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్‌పీఓ), కంపెనీలు (ఎఫ్‌పీసీ), ఎగుమతిదారులు, వ్యవసాయ పారిశ్రామికవేత్తలు ప్రపంచ మార్కెట్లలో అవకాశాలను అందిపుచ్చుకోవడానికి స్ఫూర్తినిస్తుందని అపెడా ఆశాభావం వ్యక్తం చేసింది. భవిష్యత్తులో కూడా రాష్ట్ర ప్రభుత్వాలు, ఎగుమతిదారులతో కలిసి పనిచేసి, ఎగుమతుల మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తామని, భారత వ్యవసాయ ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా ప్రోత్సహిస్తామని అపెడా స్పష్టం చేసింది.

# ది న్యూ అడిక్షన్ ఎకానమీ.. మీ మెదడుపై అదృశ్య యుద్ధం!



ప్రపంచం మొత్తం మీ అరచేతిలో ఉందని మీరు సంబరపడుతున్నారా? కానీ వాస్తవానికి ఆ అరచేతిలో ఉన్న స్మార్ట్‌ఫోనే మిమ్మల్ని బందీని చేస్తోందని మీకు తెలుసా? సిలికాన్ వ్యాలీలోని టెక్ కంపెనీలు కేవలం సాఫ్ట్‌వేర్‌ను మాత్రమే తయారుచేయడం లేదు; అవి మన ప్రమేయం లేకుండానే మనల్ని బానిసలుగా మార్చే 'డిజిటల్ డ్రగ్స్'ను డిజైన్ చేస్తున్నాయి. దీనినే నిపుణులు 'అడిక్షన్ ఎకానమీ' అని పిలుస్తున్నారు.

### మీ సమయమే వారి పెట్టుబడి!

సాధారణంగా ఏదైనా వస్తువు కొనాలంటే మనం డబ్బులు చెల్లిస్తాం. కాని ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ వంటి యాప్స్ మనకు ఉచితంగా సేవలు అందిస్తున్నాయని మనం భ్రమపడుతుంటాం. ఒక వస్తువుకు మీరు డబ్బు చెల్లించడం లేదంటే, అక్కడ మీరే ఒక వస్తువు అని అర్థం. మీ సమయం, శ్రద్ధ, వ్యక్తిగత సమాచారమే వారి పెట్టుబడి. మీరు ఫోన్ చూస్తూ గడుపుతున్న ప్రతి అదనపు నిమిషం ఈ కంపెనీల పాలిట ఒక బంగారు గుడ్డు. మీరు ఎంత ఎక్కువ సమయం స్క్రీన్‌కు అతుక్కుపోతే, ఆ కంపెనీల షేర్ల విలువ అంతగా పెరుగుతుంది. 2026 ముగిసే నాటికి సోషల్ మీడియా యాడ్ మార్కెట్ సుమారు రూ.26 లక్షల కోట్లకు చేరుకోనుందంటే, మన ఏకాగ్రతను వారు ఎంత ఖరీదైన వస్తువుగా మార్చారో అర్థం చేసుకోవచ్చు. మెటా, గూగుల్ వంటి సంస్థలు రోజుకు వేల కోట్లు సంపాదిస్తున్నాయంటే, దానికి ఇంధనం మన మెదడులోని డోపమైన్, మన చేతిలోని సమయమే!

### దిగ్భ్రాంతికర గణాంకాలు

2025--26 నివేదికల ప్రకారం ఇటీవలి గణాంకాలు చూస్తుంటే మనం ఎంతటి ప్రమాదకర స్థితిలో ఉన్నామో అర్థమవుతుంది. సగటు భారతీయుడు రోజుకు దాదాపు 6.5 గంటల సమయాన్ని ఇంటర్నెట్‌పై గడుపుతున్నాడు. ఇందులో మూడు గంటల కంటే ఎక్కువ సమయం కేవలం వినోదం, సోషల్ మీడియాకే పరిమితం. ఒకప్పుడు మనుషుల్లో పన్నెండు సెకన్లుగా ఉన్న అటెన్షన్ స్పాన్, ఇప్పుడు ఎనిమిది సెకన్లకు పడిపోయింది. ఒక గోల్డెన్ ఫిష్ అటెన్షన్ స్పాన్ తొమ్మిది సెకన్లు. అంటే మనం దానికంటే ఘోరంగా ఉన్నామన్నమాట! రోజుకు ఐదుగంటల కన్నా ఎక్కువ స్క్రీన్ టైమ్ ఉన్న టీనేజర్లలో ఆత్మహత్య ఆలోచనలు లేదా తీవ్రమైన ఒత్తిడి వచ్చే అవకాశం 35 శాతం పెరిగినట్లు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ నివేదిక చెబుతోంది. ఆన్‌లైన్ గేమింగ్ అడిక్షన్ వల్ల 2025లో భారతీయ కుటుంబాలు దాదాపు 50 వేల కోట్ల రూపాయలకుపైగా నష్టపోయినట్లు అంచనా.

### బయటపడటం ఇలా...

ఈ 'అడిక్షన్ ఎకానమీ'లో మీ విలువైన జీవితాన్ని, సమయాన్ని తాకట్టు పెట్టకండి. ఈ రోజే మీ డిజిటల్ ప్రయాణాన్ని నియంత్రించుకోండి. స్మార్ట్‌ఫోన్ కంటే మీ స్మార్ట్‌నెస్ గొప్పదని నిరూపించండి! మీ ఫోన్ స్క్రీన్‌ను రంగులు లేకుండా 'బ్లాక్ అండ్ వైట్'లో మార్చండి. రంగులు లేకపోతే మెదడుకు ఆ దృశ్యాలు ఆకర్షణీయంగా అనిపించవు, తద్వారా ఫోన్ వాడకం 30 శాతం తగ్గుతుంది. ప్రతి 20 నిమిషాలకు ఒకసారి, 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును 20 సెకన్ల పాటు చూడండి. ఇది కంటి ఒత్తిడిని తగ్గించడమే కాకుండా, మెదడుకు చిన్న విరామాన్ని ఇస్తుంది. డైనింగ్ టేబుల్, బెడ్రూమ్‌లో ఫోన్‌ను అనుమతించకండి. ముఖ్యంగా నిద్రపోయే గంట ముందు ఫోన్‌ను పక్కన పెట్టడం వల్ల 'మెలటోనిన్' హార్మోన్ ఉత్పత్తి సక్రమంగా జరిగి గాఢ నిద్ర పడుతుంది. మీ ఫోన్లోని సెట్టింగ్స్‌లో 'డిజిటల్ వెల్--బీయింగ్' ఆప్షన్ ద్వారా ప్రతి యాప్‌కు సమయాన్ని కేటాయించుకోండి. సమయం ముగియగానే యాప్ లాక్ అయ్యేలా చూసుకోండి. ఖాళీ సమయం దొరకగానే ఫోన్ తీయకండి. ఆ ఖాళీ సమయాన్ని ఆలోచనల కోసం, ప్రకృతిని గమనించడం కోసం కేటాయించండి. సృజనాత్మకత ఎప్పుడూ ఖాళీ మెదడులోనే పుడుతుంది.

# అమెరికా తర్వాత మనమే..

### సైబర్ బాధిత దేశాల్లో రెండో స్థానంలో భారత్

### ఏఐని ఆయుధంగా మలుచుకుంటున్న నేరస్తులు..

### కృత్రిమ మేధ సాయంతో కొత్త తరహా నేరాలకు శ్రీకారం

పెట్టుబడి మోసాలు, డిజిటల్ అరెస్ట్, నకిలీ జాబ్ ఆఫర్స్.. తీరు ఏదైనా సైబర్ మోసాలు ఇప్పుడు నిత్యకృత్యం అయ్యాయి. ఇంటర్నెట్ వినియోగం అధికం అవుతున్న కొద్దీ నేరాల సంఖ్య పెరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా సైబర్ మోసాలకు అత్యధికంగా గురవుతున్న దేశాల్లో భారత్ రెండో స్థానంలో నిలిచిందంటే ముప్పు తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. సైబర్ నేరాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగం గణనీయంగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. సైబర్ నేరగాళ్ల లక్ష్యంగా ఉన్న దేశాల్లో అమెరికా తర్వాత భారత్ నిలిచింది. భారత్‌లో ఆంగ్లం మాట్లాడే డిజిటల్ వినియోగదారులు అధికంగా ఉండటం, ఆన్‌లైన్ ఆర్థిక లావాదేవీలు వేగంగా విస్తరిస్తుండటమే ఇందుకు ప్రధాన కారణమని అమెరికాకు చెందిన టెక్నాలజీ దిగ్గజం మెటా పేర్కొంది. ప్రస్తుతం ఈ ముఠాలు ఒక ప్రొఫెషనల్ వ్యాపార సంస్థల తరహాలో అత్యంత వ్యవస్థీకృతమై పనిచేస్తున్నాయని తెలిపింది. వీరు తమ లక్షిత వ్యక్తులను గుర్తించడానికి, భారీ స్థాయిలో మోసాలకు పాల్పడటానికి సోషల్ మీడియా, మెసేజింగ్ ప్లాట్‌ఫామ్స్, ఇతర డిజిటల్ సాధనాలను ఉపయోగిస్తున్నారని 2026 ప్రథమార్థానికి సంబంధించిన అడ్వర్సరియల్ థ్రెట్ రిపోర్ట్‌లో వెల్లడించింది.

### కోట్లాది ఖాతాలకు చెక్..

కంపెనీ విధానాలను ఉల్లంఘించిన, అలాగే మోసాలు, మోసపూరిత పద్ధతులు అవలంబించిన వ్యక్తులు, ప్రమాదకరమైన సంస్థలకు చెందిన 15.9 కోట్ల పైచిలుకు అడ్వర్టై?టజింగ్ ఖాతాలను, 1.09 కోట్ల కంటే ఎక్కువ ఫేస్‌బుక్, ఇన్‌స్ట్?రగామ్ ఖాతాలను, 6,00,000 ఫేస్‌బుక్ పేజీలను 2025లో తొలగించినట్టు మెటా ప్రకటించింది. గత ఏడాది మోసపూరిత అడ్వర్టై?టజింగ్ ఖాతాల్లో వినియోగదారుల నుంచి ఫిర్యాదులు రాకముందే 92% తొలగించినట్టు తెలిపింది.



### కొత్త తరహా మోసాలు..

ప్రజల బలహీనమైన పరిస్థితులను, మానసిక ఆందోళనను ఆసరాగా చేసుకుని కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారని మెటా తెలిపింది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉండి తక్కువ ధరలో అద్దె ఇళ్ల కోసం వెతికే వారిని లక్ష్యంగా చేసుకుని నకిలీ అద్దె ఇళ్ల ప్రకటనలను పోస్ట్ చేసే నెట్‌వర్క్‌లను పరిశోధకులు కనుగొన్నారు. మరో కలవరపరిచే ధోరణి ఏమంటే నకిలీ అంత్యక్రియల లైవ్‌స్ట్రీమ్ మోసాలు. ఇందులో అంత్యక్రియల సేవా నిర్వాహకులుగా నటిస్తూ ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను సైబర్ నేరగాళ్లు సంప్రదిస్తారు. లేని స్మారక సేవలను ప్రత్యక్ష ప్రసారం చేస్తామని చెప్పి అందుకు డబ్బులు వసూలు చేస్తున్నారని మెటా తెలిపింది.

### సులభంగా నేరాలు..

భారత్‌లో సైబర్ నేరాలకు సంబంధించిన ఆర్థిక నష్టాలు భారీగా పెరిగాయి. 2024లోనే అంచనా వేసిన నష్టాలు రూ.22 వేల కోట్లు దాటాయి. ఇది సైబర్ దాడుల తీవ్రతను నొక్కిచెబుతోంది. ప్రస్తుతం అనేక ఫిషింగ్ మోసాలు ఏఐ ద్వారా రూపొందించిన సందేశాలతో జరుగుతున్నాయి. దీనివల్ల వాటిని గుర్తించడం మరింత కష్టతరంగా మారుతోంది. జెనరేటివ్ ఏఐ వల్ల మోసగాళ్లకు నేరం చేయడం సులభతరమైంది.

### ఏఐ ఆధారిత యాప్స్‌తో..

వాస్తవికమైనవిగా భ్రమించేలా సందేశాలను, నకిలీ ప్రొఫైల్స్‌ను, అత్యంత క్లిష్టమైన ఫిషింగ్ వెబ్‌సైట్స్‌ను సృష్టించడానికి నేరగాళు ఏఐని ఉపయోగిస్తున్నారు. డీప్‌ఫేక్ సాంకేతికత అసలైన కంటెంట్‌కు, మార్చిన కంటెంట్‌కు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని కనుగొనడం మరింత క్లిష్టతరం చేసింది. అశ్లీల చిత్రాలను రూపొందించే ఏఐ ఆధారిత యాప్స్ వెల్లువెత్తడం కూడా ఒక పెద్ద ముప్పుగా మారింది. ఈ సాధనాలతో వ్యక్తుల సమ్మతి లేకుండా నకిలీ నగ్న చిత్రాలను సృష్టిస్తున్నారు. వీటి ద్వారా వ్యక్తుల గోప్యతకు, వ్యక్తిగత భద్రతకు తీవ్రమైన ముప్పును కలిగి స్తున్నారు. వీటిని బహిర్గతం చేస్తామంటూ బెదిరించి వేధింపులకు, బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇటువంటి యాప్స్‌ను అరికట్టడానికి, వీటిని ప్రచారం చేసే లక్షలాది ప్రకటనలను తొలగించామని, ఆ సేవలను ప్రోత్స హించే అనేక ఖాతాలు, నెట్‌వర్క్‌లపై కఠిన చర్యలు తీసుకున్నామని మెటా నివేదించింది.

### ఆగ్నేయాసియా నుంచి..

భారతీయ వినియోగదారులను లక్ష్యంగా చేసుకున్న అనేక నెట్‌వర్క్‌లు ఆగ్నేయాసియాలోని మయన్మార్, కంబోడియా, లావోస్ వంటి ప్రాంతాల్లో వ్యవస్థీకృత స్కామ్ కేంద్రాల నుంచి పనిచేస్తున్నాయి. మోసగాళ్ల ముఠాలు ఒకే చోట స్థిరంగా ఉండటం లేదు. వీరు నిరంతరం తమ ప్రాంతాలను మారుస్తూనే మోసపూరిత విధానాలను మరింత మెరుగుపరుస్తున్నారని మెటా వెల్లడించింది.

# ఒక్క తీర్పు.. ఒక్కరోజులో 49 వేల మంది.. అసలు స్పెయిన్ పాలిత స్యూటాలో ఏం జరుగుతోంది?

### 24 గంటల్లో స్యూటాలోకి 49 వేల మంది ప్రవేశం

### స్పెయిన్ సుప్రీంకోర్టు ఇటీవల తీర్పే కారణమని అనుమానాలు

### సముద్రం దాటివచ్చిన వారిని వెంటనే పంపొద్దన్న కోర్టు

### శాశ్వత ఆశ్రయం లభిస్తుందన్న ఆశతో వలసల వెల్లువ

### సముద్ర మార్గంలో 18 మంది మృతి

### పరిస్థితి అదుపునకు సైన్యాన్ని మోహరించిన స్పెయిన్



ఒక చిన్న భూభాగం.. కానీ ప్రపంచ రాజకీయాల్లో పెద్ద చర్చ. వేలాది మంది ప్రాణాలను పణంగా పెట్టి అక్కడికి చేరేందుకు సముద్రంలో దూకుతున్నారు. కొందరు అలలను దాటుకుని గమ్యానికి చేరుతుంటే.. మరికొందరు అదే సముద్రంలో ప్రాణాలు కోల్పోతున్నారు. పరిస్థితి అదుపు తప్పడంతో స్పెయిన్ సైన్యాన్ని రంగంలోకి దించాల్సి వచ్చింది. గత 24 గంటల్లోనే 49 వేల మందికిపైగా స్యూటాలోకి ప్రవేశించినట్లు స్పెయిన్ ప్రకటించడం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అసలు స్యూటా ఎక్కడుంది? ఎందుకు వేలాది మంది అక్కడికి వెళుతున్నారు? ఒక్కసారిగా పరిస్థితి ఎందుకు మారింది? ఈ సంక్షోభం వెనుక కథేంటి?.. ఈ ప్రశ్నలకు సమాధానాలు చూద్దాం.

స్యూటా ప్రత్యేకత ఏంటి?

ఉత్తర ఆఫ్రికాలోని మొరాకో తీరానికి ఆనుకుని ఉన్న స్పెయిన్‌కు చెందిన చిన్న స్వయం ప్రతిపత్తి ప్రాంతమే స్యూటా. భౌగోళికంగా ఆఫ్రికాలో ఉన్నా.. రాజకీయంగా స్పెయిన్‌లో భాగం. అందువల్ల ఇది యూరోపియన్ యూనియన్ భూభాగమే. యూరప్‌లోకి వెళ్లాలనుకునే వలసదారులకు ఇది అత్యంత దగ్గరి మార్గం.

ఇప్పుడు ఏం జరిగింది?

ఈసారి పరిస్థితి గతంతో పోలిస్తే మరింత తీవ్రంగా మారింది. ఒక్క రోజులోనే 49 వేల మందికిపైగా స్యూటాలోకి ప్రవేశించినట్లు స్పెయిన్ తెలిపింది. శరణార్థుల కేంద్రాలు నిండిపోయాయి. స్థానిక పోలీసులు పరిస్థితిని అదుపు చేయలేని స్థితి ఏర్పడింది. దీంతో సైన్యం, నౌకాదళం, వైమానిక దళాన్ని రంగంలోకి దించి సరిహద్దు భద్రతను కట్టుదిట్టం చేశారు.

ప్రాణాలకు తెగించి మరీ..

స్యూటాకు చేరే మార్గం అత్యంత ప్రమాదకరం. మొరాకో తీరం నుంచి సముద్రంలో ఈదుకుంటూ సరిహద్దు దాటాల్సి వస్తుంది. బలమైన అలలు, సముద్ర ప్రవాహాలు, సరిహద్దు అడ్డంకులు ఈ ప్రయాణాన్ని మరింత ప్రమాదకరంగా మారుస్తాయి. ఈసారి కూడా కనీసం 18 మంది మృతి చెందారు. ఎక్కువ మంది మునిగిపోయారు. మరెందరో నీటిలో చిక్కుకోగా సహాయక బృందాలు కాపాడాయి.

ఒక్కసారిగా ఎందుకు పెరిగింది?

తాజా సంక్షోభానికి ఒక కీలక పరిణామం కారణమైందని అధికారులు భావిస్తున్నారు. ఇటీవల స్పెయిన్ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం.. సముద్ర మార్గంలో స్యూటా లేదా మెలిల్లాకు చేరిన వలసదారులను వెంటనే మొరాకోకు వెనక్కి పంపకూడదు. వారి పరిస్థితిని పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలి. దీంతో చట్టబద్ధంగా ఉండేందుకు అవకాశం కల్పిస్తారనే వదంతులు వ్యాపించడంతో ఒక్కసారిగా వలసలు పెరిగాయి.

పాత వివాదమే మరో కారణమా?

స్యూటాపై స్పెయిన్, మొరాకో మధ్య వివాదం కొత్తది కాదు. 1580 నుంచి ఈ ప్రాంతం స్పెయిన్ అధీనంలో ఉంది. అయితే మొరాకో ఇప్పటికీ దీనిని తన భూభాగంగానే పరిగణిస్తోంది. 2021లో కూడా మొరాకో సరిహద్దు నియంత్రణలను సడలించడంతో రెండు రోజుల్లో సుమారు 8 వేల మంది స్యూటాలోకి ప్రవేశించారు. అప్పట్లో రెండు దేశాల మధ్య దౌత్య ఉద్రిక్తతలు కూడా నెలకొన్నాయి.

యూరప్‌కూ సవాల్

యూరోపియన్ యూనియన్‌కు స్యూటా భూసరిహద్దు. అందుకే అక్కడ జరిగే ప్రతి పరిణామం యూరప్ మొత్తంపై ప్రభావం చూపుతుంది. అక్రమ వలసలు పెరిగితే భద్రత, ఆశ్రయ విధానాలు, సరిహద్దు నిర్వహణపై ఒత్తిడి పెరుగుతుంది. ఇప్పటికే ఇటలీ కఠిన చర్యలు అవసరమని సూచించింది. మరోవైపు యూరోపియన్ యూనియన్ సరిహద్దు భద్రతా సంస్థ ఫ్రాంటెక్స్ కూడా సహకారం అందించేందుకు సిద్ధమైంది.

ముందున్న సవాళ్లు

సరిహద్దు వద్ద సైన్యాన్ని మోహరించడం తాత్కాలిక పరిష్కారమే. పేదరికం, నిరుద్యోగం, రాజకీయ అస్థిరత, యుద్ధాలు, మానవ అక్రమ రవాణా వంటి మూల సమస్యలు కొనసాగినంత కాలం వలసల ప్రవాహం ఆగడం కష్టమేనని నిపుణులు చెబుతున్నారు.

# నిధి అగర్వాల్ కొత్త సినిమా.. ఈసారి ఏకంగా మైథలాజికల్ థ్రిల్లర్!



వరాహ ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న సినిమా
నిధి పుట్టినరోజున ప్రారంభమైన చిత్రీకరణ
సినిమాకు శ్రీనివాస్ గోపిశెట్టి దర్శకత్వం
హీరోయిన్ ప్రధానంగా సాగే కథ

హీరోయిన్ నిధి అగర్వాల్ కొత్త సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసారి ఆమె ఓ విభిన్న కథతో అలరించనున్నట్లు తెలుస్తోంది. నిధి తదుపరి చిత్రం మైథలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కనుందని సినీ వర్గాల సమాచారం. హీరోయిన్ ప్రధానంగా సాగే ఈ కథలో ఆమె ఇప్పటివరకు చేయని పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. వరాహ ఫిల్మ్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ సినిమా ఆ సంస్థకు తొలి ప్రొడక్షన్. సునీత్ పడోల్కర్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. 'తంత్ర' ఫేమ్ శ్రీనివాస్ గోపిశెట్టి దర్శకత్వం వహిస్తున్నాడు. నిధి పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమాను పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభించారు. అదే రోజు చిత్రీకరణ కూడా మొదలైంది. సినిమా ప్రారంభోత్సవంలో పి. అశోక్, పి. రేణుక తొలి షాట్‌కు కెమెరా స్విచాన్ చేశారు. నిధి అగర్వాల్ చిత్రబృందంతో కలిసి కార్యక్రమంలో పాల్గొంది. ప్రభాస్ నటించిన 'ది రాజా సాబ్', పవన్ కల్యాణ్ నటించిన 'హరి హర వీర మల్లు' చిత్రాల్లో నిధి నటనకు మంచి స్పందన వచ్చింది. ఇప్పుడు మరో ఆసక్తికరమైన కథతో ఆమె ప్రేక్షకుల ముందుకు వస్తోంది.



సినిమా ప్రారంభం సందర్భంగా మేకర్స్ నిధి ఫస్ట్‌లుక్‌ను కూడా విడుదల చేశారు. అందులో ఆమె ఒక చేతిలో దీపం పట్టుకుని.. మరో చేతితో దానికి రక్షణగా నిలిచినట్లు కనిపిస్తోంది. వెనుక భాగంలో అనేక చేతులతో ఉన్న దేవత ఆకారం కనిపిస్తోంది. ఈ పోస్టర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. దర్శకుడు శ్రీనివాస్ గోపిశెట్టి హీరోయిన్ చుట్టూ తిరిగేలా బలమైన కథను సిద్ధం చేసినట్లు సమాచారం. త్వరలోనే సినిమా టైటిల్‌ను ప్రకటించనున్నట్లు తెలుస్తోంది.



# 'సలార్ 2'పై బిగ్ అప్డేట్.. అదే టైమ్‌లో రిలీజ్ కన్ఫర్మ్!






ఇండియన్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్ ప్రభాస్, మాస్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో రాబోతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'సలార్ 2: శౌర్యాంగపర్వం'. మొదటి భాగం 'సలార్: పార్ట్ 1 – సీజ్‌ఫైర్' థియేటర్లలో తెచ్చిన తుఫాన్ ఎలాంటిదో అందరికీ తెలిసిందే. ఇప్పుడు ఈ సీక్వెల్ షూటింగ్ రిలీజ్ కి సంబంధించి, ఒక సాలిడ్ అప్డేట్ బయటకు వచ్చింది. ఈ వార్తతో ప్రభాస్ అభిమానుల్లో ఒక్కసారిగా పండగ వాతావరణం నెలకొంది. మరి ఆ అప్డేట్ పైన మనము ఓ లుక్ వేద్దాం.. పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలు ఉన్న 'సలార్ 2' షూటింగ్ ఇప్పటికే కొంత భాగం పూర్తయింది. మిగతా చిత్రీకరణను వచ్చే ఏడాదిలోనే అంటే 2027లో పూర్తి చేయాలని మేకర్స్ గట్టిగా డిసైడ్ అయ్యారు. ఇక ఖాన్సార్ సామ్రాజ్యంలో దేవ, వరదరాజ మన్నార్ ల మధ్య రాబోయే అసలైన యుద్ధం కోసం ఫ్యాన్స్ ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఈ తాజా క్లారిటీతో సినిమాపై మరింత హైప్ పెరిగింది. ఎన్టీఆర్ సినిమాతో ప్రశాంత్ నీల్ బిజీ: ప్రస్తుతం దర్శకుడు ప్రశాంత్ నీల్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ తో కలసి 'డ్రాగన్' సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ వేగంగా జరుగుతుండగా, 2027 ప్రారంభం నాటికే దీన్ని పూర్తి చేయాలని నీల్ ప్లాన్ చేస్తున్నారు. ఆ సినిమా పనులు ముగియగానే ప్రశాంత్ నీల్ తన దృష్టినంతా పూర్తిగా 'సలార్ 2' పైనే పెట్టనున్నారు. వరుస ప్రాజెక్టులతో ప్రభాస్ హడావిడి: మరోవైపు ప్రభాస్ కూడా తన చేతిలో ఉన్న ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసే పనిలో ఉన్నారు. ప్రస్తుతం ఆయన నటిస్తున్న 'ఫౌజీ' చిత్రం ముగింపు దశకు చేరుకుంది. అలాగే 'స్పిరిట్', 'కల్కి 2' చిత్రాల షూటింగ్‌లు కూడా రీసెంట్‌గానే మొదలయ్యాయి. ప్రశాంత్ నీల్ వచ్చేలోగా ప్రభాస్ తన 'ఫౌజీ', 'స్పిరిట్' షూటింగ్స్ ఒక కొలిక్కి తీసుకురానున్నారు.

# 25వ సినిమా.. చైతూ ఏ లెక్కలో వెళ్తాడో!



నాగచైతన్య కెరీర్ ఇప్పుడు 25వ సినిమా దగ్గరకు వచ్చేసింది. మైల్‌స్టోన్ నంబర్ కావడంతో సహజంగానే ఫ్యాన్స్‌లో కాస్త ఎక్కువ అంచనాలు ఉంటాయి. అయితే అంతకంటే ముందు చైతూ చేస్తున్న వృషకర్మ కూడా చిన్న సినిమా కాదు. తండేల్ తో ఇప్పటికే వంద కోట్ల క్లబ్ చూసిన చైతూ, ఇప్పుడు తన కెరీర్‌లోనే పెద్ద కాన్వాస్‌లో కనిపించే సినిమాతో ముందుకు వస్తున్నాడు. విరూపాక్షతో తొలి సినిమాకే వంద కోట్ల రేంజ్ చూసిన కార్తీక్ దండు వృషకర్మను తెరకెక్కిస్తున్నాడు. ఇప్పటివరకు బయటకు వచ్చిన కంటెంట్‌లో మిస్టరీ, అడ్వెంచర్, గ్రాఫిక్స్‌కు మంచి స్పేస్ కనిపిస్తోంది. చైతూ కూడా ఇంతకుముందు చేయని ప్రపంచంలోకి వెళ్లాడు. సినిమా కంటెంట్ క్లిక్ అయితే తండేల్ తర్వాత ఆయన మార్కెట్‌ను మరో మెట్టు ఎక్కించే అవకాశం దీనికి ఉంది. అందుకే వృషకర్మ తర్వాత వచ్చే 25వ సినిమా మీద ఫ్యాన్స్ లెక్క కూడా కాస్త వేరుగా ఉంటుంది. మైల్‌స్టోన్ కాబట్టి భారీ బడ్జెట్ ఉండాలనే రూల్ ఏమీ లేదు. కానీ ముందు సినిమా విజువల్‌గా పెద్ద స్థాయిలో ఉండి, బాక్సాఫీస్ దగ్గర కూడా మంచి రిజల్ట్ ఇస్తే తర్వాత వచ్చే సినిమాకు అంచనాలు ఆటోమేటిక్‌గా పెరుగుతాయి. అప్పుడు 25వ సినిమా కోసం చైతూ ఎలాంటి కథ ఎంచుకుంటాడన్నదే ఎక్కువ ఆసక్తి పెంచుతుంది. ఇక్కడే వెంకీ అట్లూరి పేరు వినిపిస్తోంది. నాగవంశీ నిర్మాణంలో చైతూ 25వ సినిమాను వెంకీ డైరెక్ట్ చేసే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. ఇంకా అధికారికంగా ఏమీ ఫిక్స్ కాలేదు. కానీ ఈ కాంబినేషన్ నిజమైతే ఫ్యాన్స్ లో అంచనాలు మళ్ళీ మరోలా పెరుగుతాయి. వృషకర్మ తరహా భారీ అడ్వెంచర్ తర్వాత వెంకీ అదే రూట్‌లో వెళతాడా అనేది అసలు డౌట్

# రాశి ఖన్నా స్టన్నింగ్ లుక్స్.. సోషల్ మీడియాలో క్రేజీ ఫొటోలు



టాలీవుడ్ అందాల భామ రాశి ఖన్నా సరికొత్త గ్లామరస్ ఫొటోషూట్‌తో సోషల్ మీడియాను ఊపేస్తోంది. ఆమె అద్భుతమైన అందాలు, స్టైలిష్ లుక్స్ అభిమానులను కట్టిపడేస్తున్నాయి. వింటేజ్, వింటర్-చిక్ శైలిలో ఆమె పంచుకున్న ఈ లేటెస్ట్ పిక్స్ ప్రస్తుతం నెట్టింట విపరీతంగా వైరల్ అవుతున్నాయి. రాశి ఖన్నా గ్లామర్, ఆమె ఫ్యాషన్ సెన్స్ చూసి నెటిజన్లు లైకులు, కామెంట్ల వర్షం కురిపిస్తూ ఈ ఫొటోలను తెగ ట్రెండ్ చేస్తున్నారు. 5 అదిరిపోయే డ్రెస్సింగ్ స్టైల్ : ఈ లేటెస్ట్ ఫొటోషూట్‌లో రాశి ఖన్నా ధరించిన దుస్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భుజాలపై నుండి జారిపడేలా డిజైన్ చేసిన ఎరుపు రంగు శాలువాను టాప్‌లా స్టైల్ చేయగా, దానికి మ్యాచింగ్‌గా హై-వేస్ట్ బ్లాక్ అండ్ వైట్ ప్లీటెడ్ చెకర్డ్ మిడ్డీ స్కర్ట్ ధరించారు. ఇక ఈ కలర్ కాంబినేషన్ ఆమెకు వింటాజ్ లుక్‌తో పాటు రాయల్ ఎలిగెన్స్ తెచ్చిపెట్టింది. అలరిస్తున్న మేకప్, హెయిర్ స్టైల్: సాఫ్ట్ వేవీ హెయిర్, వార్మ్ బ్రాంజ్ మేకప్, ఫ్లష్ నూడ్ లిప్‌స్టిక్‌తో రాశి చాలా క్లాసీగా కనిపిస్తున్నారు. కెమెరా వైపు ఆమె చూస్తున్న తీరు, చూపులతోనే మాయ చేసేలా ఉంది. ఇక సౌత్ నుంచి నార్త్ వరకు అన్ని భాషల ప్రేక్షకులను తన నటనతో, అందంతో మెప్పిస్తున్న రాశి ఖన్నా, ఫ్యాషన్ విషయంలో ఎప్పటికప్పుడు కొత్త ప్రయోగాలు చేస్తూ ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటున్నారు. చేతినిండా క్రేజీ ప్రాజెక్టులు: ప్రస్తుతం రాశి ఖన్నా కెరీర్ ఫుల్ స్వింగ్‌లో ఉంది. బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్‌లలో ఆమె వరుసగా పెద్ద సినిమాల్లో నటిస్తున్నారు. రాశి ఖన్నా తమిళంలో 'అగత్య', తెలుగులో 'తెలుసు కదా' అలాగే వార్ డ్రామా '120 బహదూర్' సినిమాల్లో నటించి మెప్పించారు. పవన్ కళ్యాణ్‌తో కలిసి 'ఉస్తాద్ భగత్ సింగ్'లో కూడా నటించారు. ఇక రజనీకాంత్‌తో 'ధర్మన్' మూవీలో నటిస్తూ భారీ ప్రాజెక్టులను తన ఖాతాలో వేసుకున్నారు. గతంలో షాహిద్ కపూర్, విజయ్ సేతుపతిలతో కలిసి నటించి మంచి విజయం సాధించిన 'ఫర్జీ' సిరీస్‌కు సీక్వెల్‌గా రాబోతున్న 'ఫర్జీ 2' షూటింగ్‌లో తాజాగా ఆమె పాల్గొంటున్నారు. ఇందులో ఆమె 'మేఘా వ్యాస్' అనే పాత్రలో మరోసారి మెప్పించనున్నారు. ఈ విషయాన్ని రాశి స్వయంగా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఇటీవల వెల్లడించడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు గ్లామరస్ ఫొటోషూట్‌లతో కుర్రకారు గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తూ, మరోవైపు వైవిధ్యమైన సినిమాలతో దూసుకుపోతున్న రాశి ఖన్నా, రాబోయే



# డిలే భారాన్ని సంక్రాంతి మోయగలదా




సాయి దుర్గా తేజ్ నటిస్తున్న 'సంబరాల ఏటిగట్టు' సినిమాను ఇంకా ఎంత కాలం సాగదీస్తారు అనే టాక్ అయితే ఉంది. మొదట్లో ఈ మూవీని 2025 సెప్టెంబర్ 25న రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. ఆ డేట్ వర్కౌట్ కాలేదు. ఆ తర్వాత ఈ ఏడాది జూన్ లో ఒక అప్డేట్ ఇస్తూ 2026 డిసెంబర్ లో థియేటర్లలోకి తీసుకొస్తామని చెప్పారు. కట్ చేస్తే ఇప్పుడు ఏకంగా 2027 జనవరి 12కి వాయిదా వేశారు. ఫైనల్ గా సినిమాను సంక్రాంతి బరిలో దించుతున్నారు. పండగ సీజన్ దొరకడం పెద్ద ప్లస్ పాయింట్ అయినా, ఇన్నాళ్ల డిలేని సంక్రాంతి అడ్వాంటేజ్ ఒక్కటే బ్యాలెన్స్ చేయగలదా అనే డౌట్ వస్తుంది. వచ్చే ఏడాది సంక్రాంతి రేసు ఇప్పటికే టైట్ అయిపోయింది. జనవరి 8న మహాకాళి థియేటర్లలోకి వస్తుంటే, శర్వానంద్ శ్రీను వైట్ల కాంబోలో తెరకెక్కిన జార్జ్ క్రిష్ జనవరి 14న రాబోతోంది. నాగార్జున కూడా సడన్ సర్ ప్రైజ్ ఇవ్వచ్చు. వీటికి తోడు వెంకటేష్ కళ్యాణ్ రామ్ లతో అనిల్ రావిపూడి చేస్తున్న మల్టీస్టారర్ సినిమా కూడా పండగనే టార్గెట్ చేసింది. రిలీజ్ టైమ్ కి వీటిలో ఎన్ని సినిమాలు రేసులో నిలబడతాయో ఇప్పుడే చెప్పలేం కానీ, బాక్సాఫీస్ దగ్గర మాత్రం గట్టి ఫైట్ తప్పదనే విషయం క్లియర్ గా తెలుస్తోంది. సంబరాల ఏటిగట్టు టీమ్ కు ఉన్న అసలు సమస్య రిలీజ్ డేట్ ఒక్కటే కాదు. ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్, క్యారెక్టర్ పోస్టర్లు ఎప్పుడో బయటకు వచ్చేశాయి. మధ్యలో ఇలా పదే పదే రిలీజ్ వాయిదా పడుతూ వస్తుంటే జనాల్లో ఆటోమేటిక్ గా ఆసక్తి తగ్గిపోతుంది. జనవరి వచ్చేసరికి ఇది ఎప్పటినుంచో నానుతున్న సినిమా అనే ఫీలింగ్ రాకుండా చూసుకోవాలి. ఇప్పుడే చూడాల్సిన ఫ్రెష్ మూవీ అనే వైబ్స్ క్రియేట్ చేయాలి. దానికి తగ్గట్టుగానే మేకర్స్ ప్రమోషనల్ కంటెంట్ ను చాలా కొత్తగా డిజైన్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. పండగ సీజన్ అనగానే బిజినెస్ పరంగా రేట్లు పెంచి అమ్ముకునే ఆస్కారం ఉంటుంది. అయితే ఇప్పటికే చాలా డిలే అయిన ప్రాజెక్ట్ కావడంతో, సంక్రాంతి పేరు చెప్పి థియేట్రికల్ టార్గెట్ ను అమాంతం పెంచేస్తే అసలుకే మోసం వస్తుంది. ఒకేసారి ఐదారు సినిమాలు థియేటర్లలో ఉన్నప్పుడు కచ్చితంగా స్క్రీన్స్ పంచుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. అలాంటప్పుడు సినిమా టాక్ కాస్త అటూ ఇటూగా ఉన్నా కలెక్షన్స్ రికవర్ చేసుకోవడానికి టైమ్ దొరకదు. కాబట్టి రేట్ల విషయంలో మేకర్స్ జాగ్రత్తగా అడుగులు వేయాలి. వరుస సెలవులు ఉండటం, ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్లకు క్యూ కట్టడం వల్ల మంచి టాక్ వస్తే రెండో రోజు నుంచే కలెక్షన్స్ పికప్ అవుతాయి. ఈ సినిమా కోసం సాయి దుర్గా తేజ్ తన లుక్, ఫిజిక్ ను పూర్తిగా మార్చేశాడు. ఐశ్వర్య లక్ష్మి, జగపతి బాబు, శ్రీకాంత్, సాయికుమార్ లాంటి స్ట్రాంగ్ కాస్టింగ్ కూడా ఈ ప్రాజెక్ట్ లో ఉంది. కాబట్టి సినిమాలో కంటెంట్ పరంగా కావాల్సినంత స్టఫ్ ఉందనే చెప్పాలి.



# న్యూయార్క్‌లో 'ఇండియా డే పరేడ్'.. చీఫ్ గెస్ట్‌గా మెరిసిన పూజా హెగ్డే!




అమెరికాలోని న్యూయార్క్ నగరంలో ఆగస్టు 16న నిర్వహించిన 44వ 'ఇండియా డే పరేడ్' అత్యంత వైభవంగా జరిగింది. ఈ ప్రతిష్టాత్మక వేడుకకు టాలీవుడ్, బాలీవుడ్ నటి పూజా హెగ్డే ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పసుపు రంగు సాంప్రదాయ దుస్తుల్లో ఆమె మెరిసిపోతూ భారతీయులందరినీ ఆకట్టుకున్నారు. విదేశాల్లో భారతీయ సంస్కృతిని చాటిచెప్పే ఈ వేడుకలో పూజా హెగ్డే సందడి చేయడం మనందరికీ ఎంతో గర్వకారణంగా మారింది. అమెరికా వీధుల్లో భారతీయ కోలాహలం: ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్ (ఫీయా) ఆధ్వర్యంలో జరిగిన ఈ పరేడ్, భారతదేశం వెలుపల జరిగే అతిపెద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఒకటిగా నిలిచింది. ఇక మాడిసన్ అవెన్యూలోని ఈస్ట్ 38వ వీధి నుండి ఈస్ట్ 27వ వీధి వరకు ఈ వేడుకలు ఎంతో ఉత్సాహంగా సాగాయి. న్యూయార్క్ వీధులన్నీ భారతీయ జెండాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో మారుమోగిపోయాయి. ప్రత్యేక ఇతివృత్తంతో స్వాతంత్ర్య వేడుకలు: ఈ ఏడాది వేడుకలను "సాంప్రదాయంలో సామరస్యం" అనే ప్రత్యేక ఇతివృత్తంతో నిర్వహించారు. భారతదేశ స్వాతంత్ర్య 80వ వార్షికోత్సవానికి చిహ్నంగా ఈ కార్యక్రమం నిలిచింది. ఇక విదేశాల్లో ఉంటున్న భారతీయులంతా ఒక్కటై తమ దేశభక్తిని, ఐక్యతను చాటుకోవడానికి ఈ వేడుక ఒక వేదికగా ఉపయోగపడింది. బుల్లితెర నటుల సందడి: ఈ పరేడ్‌లో పూజా హెగ్డేతో పాటు ప్రముఖ టీవీ సిట్‌కామ్ 'తారక్ మెహతా కా ఊల్టా చష్మా' నటీనటులు కూడా పాల్గొని రచ్చ చేశారు. దిలీప్ జోషి (జేఠాలాల్), బల్విందర్ సింగ్ సూరి (రోషన్ సింగ్), నితీష్ భలుని (టప్పు), సోనాలికా జోషి (మాధవి), అమిత్ భట్ (చంపక్‌లాల్) మరియు మందార్ చంద్వద్కర్ (భిడే) తమ నటనతో, సందడితో అభిమానులను అలరించారు. వేడుకల అనంతరం పూజా హెగ్డే అక్కడి ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. "వేలాది మంది భారతీయులు న్యూయార్క్‌లో మన సంస్కృతిని గర్వంగా చూపించడం నిజంగా గొప్ప విషయం. ఇక ఈ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొనడం నాకెంతో గర్వంగా, గౌరవంగా ఉంది. ఈ తీపి జ్ఞాపకం నా గుండెల్లో ఎప్పటికీ ఉండిపోతుంది" అని ఆమె రాసుకొచ్చారు. గ్లోబల్ స్టేజ్‌పై భారతీయ అందం: గ్లోబల్ వేదికపై మన మాతృభూమికి ప్రాతినిధ్యం వహిస్తూ పూజా హెగ్డే ఎంతో గౌరవంగా, హుందాగా వ్యవహరించారు. పసుపు రంగు చీరలో ఆమెను చూసిన అభిమానులు "గ్లోబల్ స్టేజ్‌పై ఇండియాను ఎంతో చక్కగా రిప్రజెంట్ చేశారు" అంటూ ప్రశంసల వర్షం కురిపించారు. విదేశీ గడ్డపై మన సంస్కృతిని సగర్వంగా చాటిచెప్పిన ఈ వేడుక ప్రతి ఒక్కరి హృదయాలను గర్వంతో నింపేసింది.

Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed UTTEJITA PRINTERS H.NO -801, BUDHAWAR PETA, KURNOOL, ANDHRA PRADESH - 518001. APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343,CELL:9494741301.